




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం








సంపుటి - 04 సంచిక - 238 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


### ప్రజలకు అందుబాటులో

# ఉండని నేత కెసిఆర్

- అధికారం ఉన్నా..విపక్షంలో ఉన్నా ఒకటే తరహా
- ఇకముందు ప్రజలను నమ్మించడం సాధ్యం కాదు
- కెసిఆర్ తీరుపై సర్వత్రా విమర్శలకు ఇదే కారణం



2

**హైదరాబాద్ అక్షర విజేత,**
కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకు న్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల

### మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

# జీవో విడుదల చేసిన ప్రభుత్వం



- నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ అక్షర విజేత,**
హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆక్రమిత



2లో

### అక్టోబర్ 16న కోర్టులో హాజరు కావాలని

# సీఎం రేవంత్ రెడ్డికి

# నాంపల్లి కోర్టు ఆదేశం



**హైదరాబాద్ అక్షర విజేత,** నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు ఈడీ కేసు విచారణ విచారణకు మత్తయ్య మినహా మిగతా నిందితులు గైర్హాజరు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ గైర్హాజరు.నిందితుల గైర్హాజరుపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది.మంగళవారం విచారణకు మినహాయింపు ఇవ్వాలన్న నిందితుల అభ్యర్థనకు అంగీకరించిన కోర్టు అక్టోబరు 16న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డితో సహా నిందితులందరికీ కోర్టు ఆదేశం

# వైసిపికి మరో బిగ్ షాక్

- రాజ్యసభకు ఆర్. కృష్ణయ్య రాజీనామా



**హైదరాబాద్ అక్షర విజేత,**
వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేయగా.. రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. ఆర్ కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ సెక్రటరీ బులిటెన్ విడుదల చేశారు. పదవీకాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడం గమనార్హం. ఇటీవలే వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటర మణలు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో గతంలో 11మంది వైసీపీ తరఫున ఎంపీలు ఉండగా.. మొత్తం ముగ్గురు రాజీనామాలు చేశారు.ముగ్గురు రాజీనామా చేయడంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల సంఖ్య 8కి పడిపోయింది.

### సనాతన ధర్మాన్ని ఎవ్వరూ

# కించపరచరాదు

పవన్ వ్యాఖ్యలకు కేంద్రమంత్రి బండి మద్దతు



**హైదరాబాద్ అక్షర విజేత,**
సనాతన ధర్మంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇంద్రకీలాద్రిపై ఈరోజు ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం బాగుండాలి అని పాటుపడుతున్నాం మేం.. సెక్యులరిజం అన్ని వైపుల నుంచి రావాలి అన్నారు పవన్ కల్యాణ్. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శక్తిమంతమైన మాటలు మాట్లాడారని, సంపూర్ణంగా ఆయనకు మద్దతుగా నిలుస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. ‘ ఎవరైనా సనాతన ధర్మాన్ని చెడగొట్టడానికి ప్రయత్నిస్తే, హిందువులమందరం న్యాయబద్ధంగా గళం విప్పుదాం. సెక్యులరిజం అనేది రెండు వైపుల ఉండాలి? సెక్యులరిజం పేరుతో ఒకరు విలాసాలను అనుభవిస్తుంటే, మేము దెబ్బలు తింటూ కూర్చుంటామని ఆశిస్తే అది జరగదు. మేము మౌనంగా ఉండం.‘ ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందించారు. ‘పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్. ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే‘ అని రాశారు.

# మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

## జీవో విడుదల చేసిన ప్రభుత్వం

చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రాపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది. ఈ క్రమంలో.. కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత.. హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా.. నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

# ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

**- సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక**

**- క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ**





**హైదరాబాద్ అక్షర విజేత,**

: హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్‌ఆర్‌ఎస్‌సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్‌ఆర్‌ఎస్‌సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్‌ఆర్‌ఎస్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్‌ఆర్‌ఎస్‌సీ పటాలు ఉపయోగపడతాయి. అధికారికంగా వాటిని కొనుగోలు చేస్తామని, త్వరగా ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలను కోరాం అని రంగనాథ్ వివరించారు. ఎన్‌ఆర్‌ఎస్‌సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండని నేత కెసిఆర్

వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందారాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవుతున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ధి పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అమలు చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

# హిళలకు అండగా నిలవండి

**- నెలసరి సెలవులు తప్పనిసరి**

**- ఐక్యరాజ్యసమితితో గళమెత్తిన ప్రియదర్శిని**

**న్యూయార్క్,సెప్టెంబర్24(ఆర్ఎన్ఎ):**

నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు.రెండోసారి ఐరాస సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే.. ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐరాస సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించానని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలుచేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె.. ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని కోరారు. తన పోరాటం వెనక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇదిలాఉంటే.. స్వాతంత్య్ర దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెలా తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొందించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## ప్రభుత్వ భూములకు అనుమతులు ఇచ్చిన

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- హైడ్రాపైన కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ అక్షర విజేత,**

ప్రభుత్వ భూములకు అనుమతిలిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైడ్రా పైన సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ లో భవనంలో శేరిలింగంపల్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. పేదల్ల గూడు కూల్చుతున్నారంటూ రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు.హైడ్రా పేరుతో పేదవాళ్ల బతుకులను రోడ్డుపై వేస్తున్నారు. గరీబోళ్లకు ఒక న్యాయం. తిరుపతి రెడ్డికి ఒక న్యాయమా అందరికీ ఒకే న్యాయం జరిగేలా చూడాలన్నారు. హైదరాబాద్ లో అక్రమంగా అనుమతులు, అధికారులతో మాట్లాడి గతంలో కాంగ్రెస్ ఇచ్చారన్నారు. పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మాదాపూర్ లో తిరుపతి రెడ్డి కమీషన్ల దుకాణం తెరిచిండని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పుతున్నారని తెలిపారు.హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదని ప్రజలపై హైడ్రా పేరుతో, పలు జిల్లాలలో కూడాను కొనసాగిస్తున్నారు. తిరుపతి రెడ్డిని ముట్టాలంటే అన్ని భద్రతలు కల్పించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు అడుగుతున్నారంటూ ఒక నోటీసు స్టే తెచ్చుకునేటట్టు చేశారు. గరీబోళ్ల పుస్తకాలు, సామాన్లు తీసుకుంటామంటే కూడా హైడ్రా వారికి సమయం ఇవ్వటం లేదన్నారు. బిల్డింగ్ లు నిర్ధాక్షణ్యంగా కూల్చేస్తారు. పేదవాన్ని నిర్దాక్షణ్యంగా రోడ్డున పడేస్తున్నారు. బిఅర్ఎస్ కన్ స్ట్రక్షన్ చేశారు. కాంగ్రెస్ మాత్రం డిస్ట్రక్షన్ చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం 9 నెలల్లో బెదిరింపులు, కూలగొట్టుడు, బ్లాక్ మెయిలు చేస్తున్నారన్నారు. నాగార్జున కు సంబంధించిన నిర్మాణాన్ని కూల్చేశారు, నాటి కాంగ్ర మంచిదే. గతంలో అనుమతులు ఇచ్చిందేవరన్నారు. ఎవరు పర్మిషన్ ఇచ్చారు వాళ్లపై చర్యలు తీసుకో, పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్ పాలంలో ఉన్న అధికారులు. బిఅర్ఎస్ ఆక్రమణలను ప్రోత్సహించామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు పర్మిషన్లు ఇచ్చినోళ్లను బయటకు తీయండి. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన పర్మిషన్లే. నాగార్జునకు నోటీసులు ఇస్తే, వాళ్లు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లు కూలగొట్టూ హైడ్రాకు అనుమతించిన ముఖ్యమంత్రి తెలిపారు. పేదవాళ్ల కు ఎవరు అండగా లేరని వారిపై దౌర్జన్యం చేస్తారన్నారు. పేదవాళ్లే దిక్కులేక ఎక్కడైనా నాలాలపై ఇళ్లు కట్టుకుంటారు. మ్దానవత్వం ఉన్న ప్రభుత్వమైతే వాళ్లకు నోటీసులు ఇవ్వలేదని, అదేవిధంగా పేదలకు వేరే ఇళ్లు ఇవ్వాలన్నారు. హైడ్రా కు చట్టం లేకపోతే, అనుముల తిరుపతి రెడ్డి ని ఎందుకు వదిలిపెడుతున్నారు. పేదలకు అండగా ఉండేందుకు త్వరలోనే హైదరాబాద్ ఎమ్మెల్యేలతో మీటింగ్ సమావేశం జరిపి వాళ్లకు అండగా ఉంటే కార్యక్రమాలను మాజీ ముఖ్యమంత్రి అనుమతి తో చేపడతాం అన్నారు. పాలనలో ఉన్న ప్రభుత్వం ఎక్కువ పనులు చేసి ప్రజలకు మంచి చెయ్యి, లేదంటే బిఅర్ఎస్ ఊరుకోం తెలిపారు. శ్రీధర్ బాబు అతి తెలివితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుకుంటున్నారన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన ఎవరో శ్రీధర్ బాబు చెప్పాలన్నారు. మొన్నటి హైకోర్టు తీర్పుతో వాళ్ల గుండెల్లో వణుకు మొదలైంది. అందుకే నీతి బహ్యామైన పనులు చేస్తున్నారు. బిఅర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పు, మంచి పనులు చేస్తే, ఉప ఎన్నికలు పెట్టి గెలువమన్నారు. ఎన్ని హామీలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. అవ్వ, తాతలకు నాలుగు వేలు, దివ్యాంగులకు ఆరువేల ఫించన్ అన్నారు. ఉన్న రెండు వేలు కూడా దిక్కులేవు. రాష్ట్రంలోని పెద్ద మనుషులను, యుగములను మోసం చేశారన్నారు. గెలిచిన మరుసటి రోజే 2 లక్షల రుణమాఫీ చేస్తా అన్నారు. 49 వేల కోట్ల రుణమాఫీ ని 12 వేల కోట్లతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ పొల్లాల్లో




సెల్ఫీ లతో నిరసన చెబుతున్నారు. రైతు భరోసా అన్నారు. కానీ అసలు సీఎం కుర్చీకే భరోసా లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలోని ఆడపిల్లలకు తులం బంగారం అన్నావ్. మీ ప్రభుత్వం వచ్చాక పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలందరికీ బంగారం ఇవ్వలే. యువకులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నట్లుగా ఒకే అబద్దాన్ని వందల సార్లు చెప్పి యువతను నమ్మించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ కు తీసుకొచ్చి ఏటా 2 లక్షల ఉద్యోగాలంటూ నమ్మబలికారు. బిఅర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ఇచ్చామంటూ నోటికి వచ్చినట్లు సంఖ్య చెబుతున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చావంటే కేసీఆర్ ను తిడుతూ దబాయించి బెదిరిస్తున్నారు. సచివాలయం, అంబేడ్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఫ్లై ఓవర్లు ఎక్కడ చూసిన కేసీఆర్ ఆనవాళ్లే కనిపిస్తాయి. తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటారు, చిట్టి నాయుడు. అయ్యప్ప సోసైటీలో తిరుపతి రెడ్డి ట్యాక్స్ వసూలు చేస్తున్నారు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పారు. తిరుపతి రెడ్డి ఆఫీస్ కు వెళితే కమిషన్లు, సెటిల్ మెంట్ల దందా నడిపిస్తున్నారని మీ ఎమ్మెల్యేనే చెప్పారు. చిట్టి నాయుడు కు సంబంధించిన వాళ్లంతా తెలంగాణలో స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు.ముఖ్యమంత్రి బంధువులు, సీఎం చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ధమాల్ అన్నది. ఈ తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీకి 23 సార్లు పోయారు. రాష్ట్రంలో మాత్రం ఒక్క పథకం తప్ప, మీగిత కొత్త పతకాల ద్వారా మహిళలకు న్యాయం కావడం జరుగుతలేదు వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తా అని చెప్పాడు పది నెలలు అయినా పూర్తిగా కావడం జరుగుతాలేదన్నారు. పార్టీ మారిన వాళ్లు బాధపడుతూ మళ్లీ వస్తామని చెబుతున్నారు. జేసీబీ వచ్చి ఇళ్లు కొట్టేస్తుంటే కేసీఆర్ నువ్వు రావాలని మరొక సోదరుడు అంటున్నారు. తెలంగాణలో కేసీఆర్ కావాలని అంతా కోరుకుంటున్నారు. తెలంగాణలో కేసీఆర్ గెలవటం ఖాయామని అనుకుంటున్నారు. బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. చిట్టి నాయుడు ద్వారా మాత్రం తెలంగాణ అభివృద్ధి సాధ్యం కాదు.

### ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు

# ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలి

- నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసీల్దార్ కార్యాలయాల ఏర్పాటు
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయలుల చొప్పున 117 చెక్కులను పంపిణీ





**అక్షర విజేత, నల్గొండ ప్రతినిధి :**
నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాల ఏర్పాటు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇందుకుగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిని ఆదేశించారు. మంగళవారం మంత్రి నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష 116 రూపాయలుల చొప్పున 117 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి ఇంకా 200 కల్యాణ లక్ష్మి చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ జనాభా 2 రెండు లక్షలు దాటడం, ప్రస్తుత తహసిల్దార్ కార్యాలయంపై పని ఒత్తిడి, కనగల్, తిప్పర్తి మండలాల నుండి నల్గొండ తహసిల్ పరిధిలో గ్రామాలు కలవడం, నల్గొండ జిల్లా కేంద్రం కావటం, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నల్గొండ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు వేరు వేరుగా తహసిల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండకు ప్రత్యేక తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆయన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రస్తుత తహసిల్దార్ కార్యాలయాన్ని 25 లక్షల రూపాయల ఎం ఎల్ ఏ ఎస్ డి ఎఫ్ నిధులతో పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మీటింగ్ హాల్ మరమ్మతులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, టాయిలెట్స్ తో పాటు, అన్ని గదులను ఆధునికరించడం,ఏ సి సౌకర్యం, అవసరమైన సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని, ఇందుకు అంచనాలను రూపొందించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం బాగుందని, రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధరణి దరఖాస్తుల పరిష్కారంలో ముందు ఉందని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాం నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 27,000 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, జిల్లా కలెక్టర్ చొరవతో వాటిని పరిష్కరించి ఆ సంఖ్యను 4000 కు తీసుకురావడం జరిగిందని, ప్రతికించి నల్గొండ తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించి 1400 దరఖాస్తులలో 1100 ఇదివరకే పరిష్కరించడం జరిగిందని, తక్కినవి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పని నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలని, ఎవరైనా పేదవారికి ఇబ్బంది కలిగించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. గతంలో ధరణిలో అనేక రకాల అక్రమాలు జరిగాయని వీటిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం సాధ్యమైనంతవరకు సమస్యలు లేకుండా పరిష్కరించేందుకుగాను ధరణి స్థానంలో భూమాతను తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. దీనిద్వారా సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డిఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి వెంట ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన

# విద్యతో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి







**అక్షర విజేత, నల్గొండ ప్రతినిధి:**
రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పూర్తి నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి 6, 7 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న చదువు, భోజనం, అల్పాహారం, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారాన్ని తక్కువగా ఇస్తున్నారని, దోమల సమస్య ఉందని, దుప్పట్ల కొరత ఉందని, ప్రత్యేకించి నోట్ బుక్కులు, యూనిఫారమ్ కావాలని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎట్టి పరిస్థితులలో మెనూ పాటించాలని, మెనూ ప్రకారం కాకుండా తగ్గించి భోజనం పెట్టినట్లయితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు కోరిన వాటన్నింటిని వారం పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని, బాగా కష్టపడి చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా, మంగళవారం విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే అల్పాహారం, భోజనం వడ్డించాలని, ఎక్కడ తగ్గించడానికి వీల్లేదని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మార్పు రావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థులు దోమలబారిన పడకుండా తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రిక్ పనులను చేయించాలని, పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్స్ అన్నింటికీ మరమ్మతులు చేయించిన తర్వాత కలర్ వేయించాలని, తక్షణమే నోట్ బుక్స్, యూనిఫామ్ పంపిణీ చేయాల్సిందిగా డీఈఓ ను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన లైట్లను సైతం ఏర్పాటు చేయాలని ,చిన్నచిన్న మరమ్మతులు వెంటనే చేపట్టాలని, ఇవన్నీ వారంలోపు పూర్తి కావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో ఉన్న టాయిలెట్స్, మొదటి అంతస్తులో ఉన్న హాల్ ను తనిఖీ చేసి వాటన్నింటినీ ఉపయోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎంఈఓ అరుంధతి, ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## జంగం నీలకంఠ స్వామిని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత అయిజ**
అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుఅలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన జంగం నీలకంఠ స్వామి చాతి నొప్పితో బాధపడుతున్నారు.ఈరోజు కర్నూల్ లోని జిమ్ కేర్ హాస్పిటల్ లో ఆయనను పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ఎల్ఓసి అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత అయిజ:**
అలంపూరు నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన లక్ష్మి ఆపరేషన్ కొరకు రూ"3,00,000 రూపాయలు ఎల్ఓసి కాఫీ ని కుటుంబ సభ్యులకు అందజేశారు ఎమ్మెల్యే తో పాటు ప్రశాంత్,శివ,జయన్న, అశోక్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత, కొమురవెల్లి:**
ఇటీవల చుంచనకోట గ్రామానికి కూలీ పనులకు వెళ్లి వస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి కిష్టంపేట గ్రామానికి చెందిన గడ్డం మురళి స్వీయ ప్రమాదవషత్తు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పది వేల రూపాయలు ఆర్థిక సాయం పంపగా సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం ద్వారా మృతుని కుటుంబానికి మంగళవారం రోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు పిన్నింటి దాసు, గడ్డం పర్శరాములు, రాయల ప్రభాకర్, పిన్నింటి కుమార్, పిల్లుట్ల పర్శరాములు, రాయల ఓంకార్, పిన్నింటి సాయిలు, గడ్డం కర్ణాకర్, అబ్బసాయిలు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి మునిసిపల్ కమిషనర్...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ మునిసిపల్ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్మన్ ఆలపల్లి నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం హెల్త్ క్యాంపు ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు బీపీ షుగర్, హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. విజయ శంకర్ నాయక్ అలియా అంజూమ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్,సక్రునాయక్,లింగయ్య,భవాని,కవిత పాల్గొన్నారు.

దేవరకొండ బాలుర కళాశాలలో

## స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం...




**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండలో దొంతినేని వెంకట నరసమ్మ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు పార్థసారథి మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిసరాలను శుభ్రంగా చేసుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నరసింహ, జయప్రకాష్, సైదులు, శంకరయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఎం కె ఆర్ కళాశాల విద్యార్థులు స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి : ప్రిన్సిపల్ రవి...




**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని తద్వారా సమాజంలో క్రియాశీల పాత్ర పోషించే అవకాశం కలుగుతుందని భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలపడానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కళాశాల సిబ్బంది, తదితరులున్నారు.

## గద్వాల్ టౌన్ ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

- నెమలి కంటి రామాంజనేయులు, వంట భాస్కర్, లక్ష్మన్న, శ్రీనివాసులు, తెలుగు దౌలన్న,తెలుగు పేట గోవిందు



**అక్షర విజేత మల్దకల్:**
గద్వాల్ టౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ రావు ని మంగళవారం మధ్యాహ్నం కలిసి శాలువాతో మరియు పూల బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మల్దకల్ మండలంలో పనిచేసి ప్రజలకు సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. గద్వాల ప్రజలకు అదే తరహాలో సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు

## స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో మర్రి నిరంజన్ రెడ్డి




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొని పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి మురికిని చెత్తాచెదారం ను స్వయంగా ఎత్తి తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమిషనర్ బాలకృష్ణ, ఏఈ వీరాంజనేయులు, కాలనీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ మండలంలో

# వరాల జల్లు కురిపించిన ఎమ్మెల్యే జారే

- చంద్రుగొండ కేజీబీవీ పాఠశాల మౌళిక వసతుల కల్పనకు నలభైఏడు
- లక్షల యాభైవేలు మంజూరు చేపించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అక్షర విజేత చంద్రుగొండ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పర్యటనలో భాగంగా యాజమాన్యం విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. గతంలో పాఠశాలను సందర్శించిన సందర్భంగా మౌలిక వసతులు సరిగా లేని విషయాన్ని ఎమ్మెల్యే.స్వయంగా గమనించారు అలాగే ఉపాధ్యాయులు కూడా పాఠశాలలో పలు రకాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించి వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.మౌలిక వసతుల కల్పన పాఠశాల అభివృద్ధి కోసం 47 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అభివృద్ధి కార్యక్రమాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పలు రకాల ఆట వస్తువులను స్వయంగా అందించారు. అనంతరం మహిళా శక్తి పథకం శ్రీనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచాలని ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆరు గ్యారంటీల్లో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇచ్చామని భవిష్యత్తులో కూడా మహిళలు అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు అలాగే సమీకృత వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరలోనే వ్యవసాయ రంగా అభివృద్ధి కోసం మరికొన్ని పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు మొట్టమొదటగా అశ్వరావుపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు అభ్యర్థించానని తెలిపారు ఈ కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ నాయకులు, అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల ప్రొబేషనరీ శిక్షణలో పోలీస్ స్టేషన్

# ఫంక్షనింగ్ విధులపై, ఇతర విధులపై అవగాహన

- బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు




**అక్షర విజేత గద్వాల**
ప్రొబేషనరీ శిక్షణలో పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ విధుల పై, ఇతర విదుల పై అవగాహన పెంచుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రొబెషనరీ ఎస్సై లకు సూచించారు.శిక్షణను పూర్తి చేసుకొని జిల్లా లో 9 నెలల పాటు ప్రొబేషనరీ ఎస్సై గా శిక్షణ పొందేందుకు జిల్లా కు వచ్చిన 8 మంది సివిల్ ఎస్సైలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ని కలసి రిపోర్ట్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నలుగురు అధికారులకు గ్రేహౌండ్స్ శిక్షణకు , మరో నలుగురు అధికారులను పోలీస్ స్టేషన్ లకు కేటాయించడం తరవాత పోలీస్ స్టేషన్ లో శిక్షణ పూర్తి అయిన వారికి గ్రేహౌండ్స్ శిక్షణకు, గ్రేహౌండ్స్ శిక్షణ పూర్తి అయిన వారికి పోలీస్ స్టేషన్ లకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ , హెడ్ కానిస్టేబుల్ గా,స్టేషన్ రైటర్స్ గా, ఎస్ హెచ్ ఓ గా మరియు వివిధ విభాగాలలో కూడా విధులు నిర్వహించవలసి ఉంటుందని పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ పై పూర్తి అవగాహన పెంచుకోవాలని, బాధ్యతా తో విధులు నిర్వహించాలని అన్నారు. డయల్ -100 కాల్స్ కు ఇన్ టైం లో రెస్పాండ్ కావడం, యన్ వి డబ్ల్యూ యన్ సర్వ్ చేయడం, కోర్టు డ్యూటీ, రిసెప్షన్ ఫంక్షనింగ్ పై మరింత అవగాహన అవసరమని , సమాజంలో ఎప్పటికప్పుడు కొత్త పోకడలతో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన పెంచుకొని చేదించాలని సూచించారు.జిల్లా కు వచ్చిన ప్రొబెషనరీ ఎస్సై లు తేజస్విని తారక సతీశ్ కుమార్ రెడ్డి కిరణ్ కుమార్ తరుణ్ కుమార్ రెడవెంకటేష్ గౌడ్ స్వాతీ కుమార్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ

**అక్షర విజేత వడ్డేపల్లి:**
అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం బుడమోర్స్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు ఎఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే డా ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బుడమర్సు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని గ్రామపంచాయతీ నందు మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగ్గిదొడ్డి ఉప్పరి దొడ్డప్ప,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి ఉప్పరి దొడ్డప్ప,పచర్ల కుమార్,డైరెక్టర్ రుక్మానందరెడ్డి డైరెక్టర్ సులోచనమ్మ,డైరెక్టర్ రంగస్వామి గార్కి ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారిని పూలమాల శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణరెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కిసాన్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు మాజీ ఎంపిటిసి వడ్డేపల్లి టౌన్ ప్రెసిడెంట్ చిన్ని బాబు లబ్బిదారులు,మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డు అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం

- మార్కెట్ యార్డు చైర్మన్ బింగి దొడ్డి దొడ్డెప్ప, వైస్ చైర్మన్ పచర్ల కుమార్
- అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ దొడ్డప్ప అధ్యక్షతన కమిటీ సమావేశం

**అక్షర విజేత అలంపూర్:**
అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో చైర్మన్ శ్రీ దొడ్డప్ప అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాల పైన చర్చించడం జరిగింది ఐజ సబ్ మార్కెట్ యార్డ్ ను మార్కెట్ యార్డ్ ను అప్గ్రేడ్ చేసి మార్కెట్ యార్డ్ గా చేయాలి అని
అలంపూర్ చౌరస్తాలో ఉన్న ప్రస్తుతం మార్కెట్ యార్డ్ ను ఆధునికరించి, రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,మార్కెట్ యార్డ్ సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

## - ఎస్ జి ఎఫ్ అండర్ 14,17 బాలికల జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నందు 68 వ ఎస్ ఎఫ్ జి అండర్ 14,17 బాలికల జిల్లా స్థాయి టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే కి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, సెక్రెటరీ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు . వాలీబాల్ పోటీలను ప్రారంభించారు ఎమ్మెల్యే .ఎమ్మెల్యే మాట్లాడుతూ.....విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యం పొంది ఉండాలి క్రీడల వల్ల మనకు మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుతుంది. క్రీడలో వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరు క్రీడలను మంచి నైపుణ్యత ను సాధించాలి నేడు జరగబోయే జిల్లా స్థాయి టోర్నమెంట్లో పాల్గొని క్రీడలను మంచిగా ప్రదర్శించాలని కోరారు. జిల్లాస్థాయిలో నుండి భవిష్యత్తులో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో కూడా గద్వాల చెందిన బాలికలు మంచిగా తమ క్రీడా నైపుణ్యాత ను ప్రదర్శించి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలి భవిష్యత్తులో మంచి క్రీడాకారిగా ఎదగాలని కోరారు. ప్రతి ఒక క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి. ఓటమి విజయానికి నాంది ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ మాజీద్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు గోవిందు, ఆలూరు రామయ్య శెట్టి, కురుమన్న, ధర్మ నాయుడు, పవన్ యాదవ్, వీరేష్, గాంధీ, మహేష్, క్రీడాకారులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి

## - శ్రీరాములు పేరు తొలగింపును తీవ్రంగా ఖండిస్తున్నాయి

## - ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ




**అక్షర విజేత ఖమ్మం :-**
తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయాలకు పొట్టి శ్రీరాములు, పేరును తొలగిస్తూ 20 - 9 - 2024 న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ (క్యాబినెట్) సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దారుణం భాషా ప్రయుక్త రాష్ట్రము కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి , అసువులు బాసిన మహనీయుని త్యాగనికి స్ఫూర్తి గా 1985 డిసెంబర్ నెలలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు విశ్వవిద్యాలయంను నెలకొల్పి తరువాత కాలం లో ఆ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు త్యాగం సమాజానికి తెలిసేలా వారి పేరును ఏర్పాటు చేస్తే... నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొట్టి శ్రీరాములు పేరుని తొలగించి, సురవరం ప్రతాపరెడ్డి పేరును పొందుపరచడం చాలా బాధాకరం ఒక మహనీయుని పేరు తొలగించే ముందు , వారి త్యాగం, విలువలు గుర్తుంచుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి ని కోరుకుంటున్నాము , సురవరం ప్రతాపరెడ్డి పేరును , ఏదైనా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి, సంస్థకు ఏర్పాటు చేయడం మంచిది కానీ, మహనీయుని పేరు తొలగించేటటువంటి చర్యను , పొట్టి శ్రీరాములు యొక్క త్యాగాన్ని కించపరిచే విధంగా భావిస్తున్నాం, తక్షణమే ఈ చర్యను నిలుపుదల చేసి, పొట్టి శ్రీరాములు పేరును పునరుద్ధరించవలసిందిగా కోరుకుంటున్నాం ,తెలంగాణలోనే కాకుండా రాజమండ్రి , శ్రీశైలం , కూచిపూడి ఈ ప్రాంతాల్లో తెలుగు వర్సి టీకి అనుబంధం శాఖలు ఉన్నాయి కాబట్టి ... రెండు తెలుగు రాష్ట్రాలు ( 58 : 42 నిష్పత్తిలో )ఈ యూనివర్సిటీని ఉమ్మడిగా నిర్వహిస్తున్నారు .... ఇటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంగీకారం లేకుండా ఏకపక్షంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అయిన నారా చంద్రబాబు నాయుడు , రేవంత్ రెడ్డి , అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనేక సందర్భాల్లో పొట్టి శ్రీరాములు యొక్క త్యాగాన్ని, ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికి తెలియజేసుకుంటున్నాం, తక్షణమే అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పునరుద్ధరించి, త్యాగాన్ని సమాజం ముందు గౌరవాన్ని కాపాడవలసిందిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్ ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ కోశాధికారి రాయపూడి జయరామ్ వైస్ ప్రెసిడంట్ ఊటూరి లక్ష్మీనరసింహారావు అదనపు కార్యదర్శియడమకంటి రామారావు అదనపు కోశాధికారి కూర శ్రీనివాస్యువజన విభాగం కమిటీ ఛైర్మన్ పబ్బతి ప్రదీప్ కల్చరల్ కమిటీ ఛైర్మన్ కందిబండ వేణుగోపాల్గౌరవ సలహాదారులువిన్నమూరి వెంకట సుబ్బారావు, కొంకిమళ్ళ మృత్యుంజయ రావు పాల్గొన్నారు

# గద్వాలో "అంతర్జాతీయ బధిరుల దినోత్సవ" అవగాహన

## - ఏఎన్ఎమ్ లతో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ సమావేశం..!






**అక్షర విజేత గద్వాల**
గద్వాల అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం" సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం "అంతర్జాతీయ బధిరుల దినోత్సవం" అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్య కిరణ్ మై , జిల్లాలోని ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రపంచంలో దాదాపు 9.9% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారని వీరిలో 51.2% మంది 60 ఏళ్ల వయస్సులో ఉన్నారని అందువల్ల, ఆ కుటుంబాలకు సైన్ లెర్నింగ్ మరియు మద్దతును అందించడానికి సేవలు తప్పనిసరిగా అందించడానికి సిద్ధంగా ఉండాలిని,తద్వారా వారు తమ జాతీయ భాషలను నేర్చుకోగలరు మరియు ఉపయోగించగలరని తెలిపారు. ఈ "అంతర్జాతీయ బధిరుల వారోత్సవం"ని పాటించేందుకు, జిల్లాలో వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలి. అలాగే అన్ని పాఠశాల యందు, కళాశాలల యందు ఈ కార్యక్రమం గురించి అవగాహన కలిగించి వినికిడి లోపం ఉన్న వారిని చించి రికార్డు చేసుకుని ఉండాలి. సాధ్యమైనంతవరకు బ్లూటూత్ ఇయర్ ప్లగ్/ హెడ్ ఫోన్ల వాల్యూమ్ 50 డేసిబల్స్ కు మించని వాటిని వినియోగించాలి, పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా నిరోధించాలి, సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలి, ఈవెంట్ల యందు ధ్వనిస్థాయి 100 డిసిబిల్స్ కు మించకుండా చూసుకోవాలి. వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించిన వెంటనే నిపుణుల దగ్గరికి రెఫర్ చేసి వారి సమస్యను పరిష్కరించాలి. ఈరోజు నుండి 29వ తారీకు వరకు నిర్వహించిన కార్యక్రమాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్ నందు అప్లోడు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు, ఎమ్ హెచ్ ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసూనారాణి, మల్లకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూపారాణి, జిల్లా ఇన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, జిల్లా డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి,వివిధ పాత్రమిక ఆరోగ్య కేంద్ర ఏ యన్ లు పాల్గొన్నారు

## తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన

# దోషులను కఠినంగా శిక్షించాలి

### - తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
కోట్లాది మంది భక్తులు మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని బిఎన్రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సమాజంలోని సనాతన ధర్మాన్ని సమూలంగా నాశనం చేసే విధంగా కుట్రలు జరుగు తున్నందున అట్టి కుట్రలను భగ్నపరిచే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తులకు ప్రసాద విషయంలో, కైంకర్యాల విషయంలో ప్రస్తుత పాలక మండలి, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు శాస్త్రీయంగా ఆగమశాస్త్రాల విధుల ప్రకారం జరుగుతాయని, అభ్యంతర పదార్థులేవి లేని విధంగా నివేదనలు ఉంటాయని భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉం దని, తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పవిత్రమైన శ్రీవారి ఆలయం ప్రసాదం లడ్డూను అపవిత్రం చేయడం హేయమైన చర్య అని కోట్లాది మంది ప్రజల మనోభాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని రవీందర్ డిమాండ్ చేశారు.

# వధూవరులకు పలువురు నాయకుల ఆశీర్వాదం

### - కురాంతర వివాహానికి మల్లి బాబు యాదవ్,

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అభినందన



**అక్షర విజేత తల్లాడ:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన తేలు నారాయణ - విజయ కుమారి (లేటు )దంపతుల ఏకైక కుమారుడు పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు గ్రామానికి చెందిన పూల ప్రభాకర్ - పెంటమ్మ ల ఏకైక కుమార్తె పూల సోనీ ల ప్రేమ వివాహం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పార్టీ పెద్దలు, బంధువులు, శ్రేయోభిలాషుల మధ్య నిరాడంబరంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు పాల్గొని ప్రేమ వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కుల, మతాంతర వివాహాలే ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, యువతీ యువకులు ప్రగతిశీల సమాజాన్ని, అభ్యుదయ మార్గాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని కోరుకుంటున్నారని, దీనివలన వరకట్న వేధింపు సమస్యలు, ఆత్మహత్యలు పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉందని ప్రేమ వివాహం చేసుకున్న జంటను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే పతే మొహమ్మద్, జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఇమ్మడి రామనాథం, అంబడిపూడి సత్యం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, మరియు స్నేహితులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అవగాహన కల్పించిన

# కొమురవెల్లి ఎస్ఐ రాజు



**అక్షర విజేత, కొమురవెల్లి:**
కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దరాజుపేట, పోతిరెడ్డి పేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం రోజు కొమురవెల్లి ఎస్సై రాజు సిబ్బందితో కలిసి సైబర్ నేరాలు, ఆన్లైన్ ఫ్రాడ్స్, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, వీడియో కాల్ ఫ్రాడ్స్, ఒటిపి ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, ప్రైజ్ ఫ్రాడ్స్, గంజాయి, ఎన్ డి పి ఎస్ యాక్ట్, కొత్త చట్టాలు మరియు లోన్ ఆప్స్ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఆన్లైన్ మోసాలా గురుంచి 1930 కీ కాల్ గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య బుద్ధులు నేర్పే ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో ప్రవర్తించిన నారాయణ విద్యా సంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి - పి.డి.ఎస్.యు డిమాండ్






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**
పాఠాలు చెప్పాల్సిన ప్రిన్సిపాల్ నిత్యం విద్యార్థులను బూతులు తిడుతుంటాడని ఆరోపిస్తూ తల్లిదండ్రులతో పాటు పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాఠశాల ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు ప్రతిరోజూ ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో ముందుండాలి గాని తన నోటికి వచ్చినట్టు ప్రిన్సిపాల్ బూతులు తిట్టడం, దుర్భాషలాడటం తగదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అందుకు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాఠశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .పాఠశాల ముందు బైఠాయించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి తల్లిదండ్రులకు,నాయకులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ సంఘటన పై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్,శ్రీధర్,లింగయ్య, మహేష్, పవన్,వినయ్తుదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ 2024 పోస్టర్ ఈవెంట్ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమళ్ల అన్నపూర్ణ




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణ లో భాగంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమ పోస్టర్ను మున్సిపల్ కార్యాలయంలో ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ గారు కమిషనర్ బి శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం 15 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు పట్టణంలో నిర్వహించుట జరుగుతుంది ఆ దీనిలో భాగంగా ఆర్పీ లతో సమావేశం ఏర్పాటు చేసి సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య కార్యక్రమాలు పాఠశాల కళాశాల విద్యార్థులు, ఎన్జీవో సంస్థలు, అసోసియేషన్లు ప్రభుత్వ ఆఫీసులలు, పబ్లిక్ పరిసర ప్రాంతాలు మరియు పట్టణ ప్రజలందరి సహకారంతో శ్రమదానం చేస్తూ సూర్యాపేట ను చెత్తరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్మోహన్‌కు ధన్యవాదాలు తెలిపిన కాటేవాడి గ్రామస్తులు

**అక్షరవిజేత,గాంధారి:**
చిన్న పోతంగల్ నుండి కాటేవాడి (నాగ్లూర్ గ్రామ పంచాయతీ) వరకు బీటి రోడ్డు పనులు సాగుతుండడంతో స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు గధన్యవాదాలు తెలిపిన కాటేవాడి గ్రామ ప్రజలు మాజీ MPTC కటేవాడి శంకర్ నగ్లూర్ సాయిలు, మాజీ వార్డు సభ్యులు సంతోష్, కాంగ్రెస్ సంతోష్,రాజేష్ వర్షాకాలం గత కొన్ని రోజుల క్రింద కాటివాడ లోని స్కూల్ కి టీచర్ వెళ్లాలంటే బురుధలో నుంచి సైకిల్ పైన వెళ్లేవారు అనా రోగ్యం పాలైతే డెలివరీకి వెళ్లాల్సి వస్తే నలుగురు మంచం పైన తీసుకెళ్లేవారు ఎడతెరిపి కురిసే



వర్షాలకు నాలుగు ఐదు రోజులు ఊర్లోనే ఉండేవారు బయటకు వెళ్లాల్సి వచ్చిన వెళ్లడానికి లేదు ఇప్పుడు గ్రామస్తులు చాలా సంతోషంగా ఉన్నారు ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నకు మేము రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలియజేశారు

# చోరీ నిందితుడు అరెస్ట్

**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిది:**
పూసపటిరేగ మండలం కొవ్వాడ గ్రామానికి చెందిన నక్కన లక్ష్మణరావు ఈనెల 13 తేదీన తన కుటుంబ సభ్యుల ఎల్ఐసి బాండ్స్ రెన్యువల్ కోసం డబ్బులు పట్టుకుని విజయనగరం ఎల్ఐసి బిల్డింగ్‌కు రాగా, అక్కడ టెక్నికల్ సమస్య వల్ల ఆ డబ్బులు కట్టకుండా ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో వైన్ షాప్ కు వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ ఒక గుర్తు తెలియని వ్యక్తి లక్ష్మణరావును పరిచయం చేసుకొని తన స్కూటీ బండి పై లిఫ్ట్ ఇస్తానని చెప్పి కొంత దూరం తీసుకెళ్ళాడు. ఇతను వద్ద ఉన్న 50,000/- నగదును దౌర్జన్యంగా లాక్కున్నాడు. ఫిర్యాదు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా స్నాచింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సిసి టి.వి.ఫుటేజ్ (టెక్నికల్ సపోర్ట్ ) సహాయం తో నిందితుడిని గుర్తించామని పట్టణ సిఐ తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఆచూకీ గురించి సమాచారం రాగా మంగళవారం పద్మావతి నగర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నప్పుడు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, అల్లినగరంకు చెందిన నిందితుడ్కెన బసవ కనకరాజు స్నాచింగ్ కు ఉపయోగించిన వాహనంపై వస్తున్నప్పుడు మోటార్ సైకిల్ ను ఆపి తనిఖీ చేసి విచారించగా నిందితుడు పై నేరం అంగీకరించాడు. అతని వద్ద స్నాచింగ్‌లో దొంగలించిన డబ్బు, 38,500/- మరియు ఎల్ఐసి బాండు రిసీప్ట్‌ను ఫిర్యాదు తరుపున ఉన్నవారి ఆధార్ కార్డులను రికవరీ చేయడం జరిగిందని నిందితుడు స్నాచింగ్ ఉపయోగించిన యమహా ఫ్యాసినో మోపెడ్ ని కూడా సీజ్ చేసి, కోర్టు నందు హాజరుపంచామని తెలిపారు,



## ఇన్నలిల్లాహి వ ఇన్న ఇలాహి రాజీవున్ గుండెపోటుతో మరణించిన జమీయతే ఉలేమా ఏ హింద్ జే యు హెచ్ అధ్యక్షులు మౌలానా ఖలీల్ సంగమి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న ఎస్ డి పి ఐ పార్టీ








**అక్షర విజేత. నంద్యాల**
పార్టీమౌలానా ఖలీల్ సంఘమి ఇస్లామిక్ వక్తగా ఇస్లాంపై జరిగేదుష్ప్రచారాలపై దౌర్జన్యాలపై ఎల్లప్పుడూ పోరాడే ఒక నాయకుడిగాఉలమాలశ్రేయస్సు,అభ్యున్నత కోసం పోరాడే ఒక మత పెద్దగా మరియు నిరుపేదల వివాహాలకు, వరదలు మరియు ఇతర విపత్తుల వల్ల నష్టపోయిన వారికి కుల మతాలకు అతీతంగా ఆదుకోవడంలో ముందు వరుసలో ఉంటారు అదేవిధంగా పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా అందరితో స్నేహభావంతో సోదర భావంతో కలిసి మెలిసి ఉంటారు జే యు హెచ్ జమియతే ఉలమా ఏ హింద్





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వంలోబాధ్యతలు నిర్వర్తిస్తూ ఉలమాల మరియు ఇస్లాం యొక్క అనేక సమస్యలపై పోరాడుతూ ఉంటారు అలాంటి మంచి వ్యక్తి నాయకుడుఇలా హఠాత్ మరణం చెందడం చాలా బాధాకరం వారి మరణం పట్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము

# ప్రతి ఒక్కరు బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకోవాలి

**- ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ**

**- డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ,డాక్టర్ బి విజయలక్ష్మి వెల్లడి**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**
ప్రతి ఒక్కరు బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ,డాక్టర్ బి విజయలక్ష్మి..స్వచ్ఛత ఈ సేవ పక్షోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని చించోడు ఏరియాలోని సబ్ సెంటర్ మొగలిగిద్ద గ్రామపంచాయతీలో ఎమ్.ఎల్.హెచ్.పి వైద్యాధికారి ప్రవీణ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి విజయలక్ష్మి,ఫరూక్ నగర్ మండల ఇన్చార్జి ఎంపీడీవో జయంత్ రెడ్డి సందర్శించారు.ఇందులో భాగంగా వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్ల కు బి.పి.చెకప్ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ.మాట్లాడుతూ,,,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పరిశుభ్రత పాటించాలని సూచించారు.30సంవత్సరములు దాటిన



ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరంలో బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు.ఎవరైతే పరీక్షలు చేయించుకొని ప్రాథమిక దశలోని బీపీ మరియు షుగర్ ను గుర్తించుకొని వారు సరియైన మందులు వాడినట్లయితే ఎలాంటి ఇబ్బందులకు (హార్ట్ ఆటాకులకు)గురికాకుండా ఉంటారని సూచించారు.బి పి మరియు షుగర్ పేషెంట్లకు ఉచితంగా ప్రభుత్వం మందులు అందజేస్తుందని తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి ఈగలు,దోమల వలన వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గాను,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దోమలను పుట్టకుండా కుట్టకుండా,పెరగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో భాగంగా గ్రామ పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని మరియు గ్రామంలోని బీపీ మరియు షుగర్ పేషంట్లను మొత్తం 42 మందికి పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్.హెచ్.పి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ చంద్రక,విలేజ్ సెక్రటరీ సయ్యద్ బాషిద్,ఏఎన్ఎంలు,అనురాధ,పుష్ప మరియు ఆశాలు పాల్గొన్నారు...

## సిఎం రిలీఫ్

# ఫండ్ చేక్ పంపిణీ



**అక్షరవిజేత,గాంధారి:**
ఈరోజు గాంధారి మండలంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం మొండి సడక్ కే శివాజీ ఇంటి దగ్గరికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది ఈ కార్యక్ర గామంలో అధ్యక్షులు మోహన్ నాయక్ ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్ టౌన్ అధ్యక్షులు సంఘని బాబా సంఘని బాలయ్య గ్రామ అధ్యక్షులు మహబూబ్ చందు డాక్టర్ నాజర్ వినోద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది..
యూట్యూబర్ హర్ష సాయిపై నార్సింగి పోలీస్ స్టేషన్ లో యువతి ఫిర్యాదు.,

# పెళ్లి పేరుతో మోసం చేశాడని కంప్లైంట్



**అక్షర విజేత రాజేంద్రనాగర్**
గండిపేట్ నార్సింగి పీఎస్ లో తమను అన్యాయం చేశాడని, పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడంటూ ఇదివరకే కొందరు సెలబ్రిటీలపై ఫిర్యాదులు వచ్చాయి.తాజాగా ఫేమస్ యూట్యూబర్ హర్ష సాయి చిక్కుల్లో పడ్డాడు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మోసం చేశాడని ఓ యువతి ఆరోపించింది. హర్షసాయి తనను మోసం చేశాడని నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తన లాయర్ తో వచ్చిన యువతి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పెళ్లి పేరుతో హర్ష సాయి, అతడి కుటుంబం తనను మోసం చేశారని ఓ యువతి ఆరోపించింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తమ వద్ద దాదాపు రూ.2 కోట్ల రూపాయలు తీసుకున్నారని యువతి నార్సింగి పోలీసుల వద్ద వాపోయింది. అయితే డబ్బు తీసుకున్నా, పెళ్లి మాట ఎత్తడం లేదని.. తనకు ఏ క్లారిటీ ఇవ్వడం లేదని బాధితురాలు తెలిపింది. హర్ష సాయితో పాటు అతడి తండ్రి మీద కూడా చర్యలు తీసుకుని, తనను న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించింది.
కాగా, హర్ష సాయి ఓ ఫేమస్ యూట్యూబర్. పేదవారికి సాయం చేస్తూ అతడు చేసిన వీడియోలకు మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి. అతడి యూట్యూబ్ ఛానల్ కు 10.9 మిలయన్ల ఫాలోయర్లు, ఇన్స్టాగ్రామ్ లో అయితే ఏకంగా 14 మిలియన్ల మంది హర్ష సాయిని ఫాలో అవుతున్నారు. మెగా అనే సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చేందుకు హర్ష సాయి సిద్ధంగా ఉన్నాడని తెలిసిందే. ఈ మూవీకి సంబంధించి ఏడాది కిందట టీజర్ విడుదల చేశారు..





# సిఎం రిలీఫ్ ఫండ్ చేక్ పంపిణీ



**అక్షరవిజేత,గాంధారి:**
ఈరోజు గాంధారి మండలంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం మొండి సడక్ కే శివాజీ ఇంటి దగ్గరికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది ఈ కార్యక్ర గామంలో అధ్యక్షులు మోహన్ నాయక్ ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్ టౌన్ అధ్యక్షులు సంఘని బాబా సంఘని బాలయ్య గ్రామ అధ్యక్షులు మహబూబ్ చందు డాక్టర్ నాజర్ వినోద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది..

# పేకాట స్థావరం పై దాడి



**అక్షర విజేత నందిపేట్...**
డొంకేశ్వర్ గ్రామంలో ఎస్సైహరి బాబు గారి ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు డొంకేశ్వర్ గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను 1)బుస రవి తండ్రి పేరు రాజేశ్వర్ వయసు 32 (2) జాగిర్ అనిల్ కుమార్ తండ్రి పేరు.శంకర్ గౌడ్.(3) గుద్దేటి దేవదాస్ తండ్రి పేరు.గంగారం.(4) ముషీకేం మహేందర్ గౌడ్. తండ్రి పేరు. పరశురాం. (5) రాహుల మహేష్ తండ్రి పేరు గంగారం( 6) నాయకుడి గంగాధర్.తండ్రి పేరు ధర్మన్న.(7) బర్ల చిన్నారెడ్డి తండ్రి పేరు ఎర్రన్న (8) మంగళారం సాయినాథ్ అరెస్టు చేసి వారి వద్ద నుంచి 14,800 /రూపాయలు నగదు మరియు వారి సెల్ ఫోన్స్ మరియు వారి వాహనాలను సిజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి నందిపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది

## నేతల్లో రాజకీయ

# విలువలు మృగ్యం !

రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. తిరుమల వ్యవహారం తీసుకుంటే గత పాలకులు ఇందులో తప్పేమి జరగ లేదని బుకాయిస్తున్నాయి. అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తిరుమలలో అపచారం జరిగితే దానికి గత పాలకులేద బాధ్యత. వారు దీనిపై విచారణ జరగాలని కోరుకోవాలి. కానీ అలా కాకుండా ఇదంతా రాజకీయ ఎత్తుగడ అని కొట్టి పారేస్తున్నారు. తమ హయాంలో జరగిన పాపాలపై విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. తెలంగాణలో వీరికి బిజెపి కూడా తోడయ్యింది. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగివున్న బిజెపి వరకు అధికారమే పరమావధిగా రాజకీయాలు నెరపుతున్నాయి. ఇకపోతే అధికారంలో ఉన్న పార్టీలోకి చేరడానికే నేతలంతా చూస్తున్నారు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రజలు, దేశం, సమస్యలు పక్కకుపోయాయి. వారు అనుకున్నదే అసలుసిసలు రాజకీయంగా మారింది. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ట విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీల్లోకి చేరడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు టిఆర్ఎస్‌లో చేరగా దానిని బిఆర్ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. వీరంతా చెప్పేది ఒక్కటే..చేరిన పార్టీ మంచిదనే. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సామం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటు న్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. రాష్ట్రాలలో తమ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకత్వంలో మొన్నటి ఎన్నికలకు ముందు అంతా చేతులు కలిపారు. అయితే వీరంతా అటుఇటుగా పార్టీలు మారుతూ సిద్ధాంతాల గురించి మాట్లాడడమే ఆశ్చర్యంగా ఉంది. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరుకూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అదికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఇతరులతో కూడా కేసులు వేయిస్తోంది. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. పార్టీ వీడిని వారికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. గతంలోనే ఓ మారు స్పీకర్‌ను ఆదేశించింది.ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతున్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు,గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయిం పుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు అప్రమత్తం కావాలి.

# వధూవరులకు పలువురు నాయకుల ఆశీర్వాదం. కురాంతర వివాహానికి మల్లి బాబు యాదవ్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అభినందన.

**అక్షర విజేత తల్లాడ:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన తేలు నారాయణ – విజయ కుమారి (లేటు )దంపతుల ఏకైక కుమారుడు పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు గ్రామానికి చెందిన పూల ప్రభాకర్ – పెంటమ్మ ల ఏకైక కుమార్తె పూల సోనీ ల ప్రేమ వివాహ%శీ% ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పార్టీ పెద్దలు, బంధువులు, శ్రేయోభిలాషుల మధ్య నిరాడంబరంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు పాల్గొని ప్రేమ వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కుల, మతా%శీ%తర వివాహాలే ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, యువతీ యువకులు ప్రగతిశీల సమాజాన్ని, అభ్యుదయ మార్గాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని కోరుకుంటున్నారని, దీనివలన వరకట్న వేధింపు సమస్యలు, ఆత్మహత్యలు పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉందని ప్రేమ వివాహం చేసుకున్న జంటను



మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే పతే మొహమ్మద్, జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఇమ్మడి రామనాథం, అంబడిపూడి సత్యం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, మరియు స్నేహితులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

### వధూవరులకు పలువురు నాయకుల ఆశీర్వాదం.

## కురాంతర వివాహానికి మల్లి బాబు యాదవ్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అభినందన

**అక్షర విజేత తల్లాడ:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన తేలు నారాయణ – విజయ కుమారి (లేటు )దంపతుల ఏకైక కుమారుడు పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు గ్రామానికి చెందిన పూల ప్రభాకర్ – పెంటమ్మ ల ఏకైక కుమార్తె పూల సోనీ ల ప్రేమ వివాహ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పార్టీ పెద్దలు, బంధువులు, శ్రేయోభిలాషుల మధ్య నిరాడంబరంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎం ఎల్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు పాల్గొని ప్రేమ వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులను అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాబోయే రోజులలో కుల, మతాతర వివాహాలే ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నదని, యువతీ యువకులు ప్రగతిశీల సమాజాన్ని, అభ్యుదయ మార్గాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని కోరుకుంటున్నారని, దీనివలన వరకట్న వేధింపు సమస్యలు, ఆత్మహత్యలు పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉందని ప్రేమ వివాహం చేసుకున్న జంటను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ కే పతే మొహమ్మద్, జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎన్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఇమ్మడి రామనాథం, అంబడిపూడి సత్యం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, మరియు స్నేహితులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# సిద్దిపేట కలెక్టర్, ఏవో లకు వినతి పత్రం అందజేత

# గజ్వేల్ బాలుర బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ ల సమస్యలను పరిష్కరించాలి

## సమస్యలతో సతమతమవుతూన్న విద్యార్థులు

**అక్షర విజేత గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ బాలుర ఎడ్యుకేషన్ హబ్ లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని సిద్దిపేట్ కలెక్టర్,ఏవో లకు యూఎస్ఎఫ్ఐ,భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి మరియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 3000 మంది విద్యార్థులు ఐదవ తరగతి నుండి పీజీ వరకు వివిధ తరగతులు అభ్యసిస్తున్నారు. దీనిలో దాదాపు 1000 మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నారు, వీరందరి కనీస అవసరాలకు సరిపడా త్రాగునీరు కానీ, వాడుకోవడానికి సాధారణ నీరు కూడా లేకపోవడం వల్ల విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ఈ హబ్ కు సరైన మెయింటెనెన్స్ లేకపోవడం వల్ల ఎక్కడబడితే అక్కడ పిచ్చి మొక్కలు, పెరిగి పాములు, కోతులు సంచరిస్తూ దీనివల్ల విద్యార్థులకు ఏ క్షణమైన అపాయం తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. ఈ హబ్ కి రాత్రి పూట వాచ్ మేన్ లేకపోవడం వల్ల బయట వ్యక్తులు హాస్టల్లోకి వచ్చి చదువుతున్న విద్యార్థులను చెడు అలవాట్లకు బానిసలుగా చేస్తూన్నారు.అలాగే గొడవలు కూడా జరిగే అవకాశం ఉంది. హాస్టళ్ళల్లో కూడా మెనూ ప్రకారం భోజనం



పెట్టకపోవడం వల్ల విద్యార్థులకు అందాల్సిన నాణ్యమైన భోజనం అందట్లేదు. ఇవే కాకుండా మరెన్నో సమస్యలు కూడా ఉన్నాయి కాబట్టి కలెక్టర్ ఎడ్యుకేషన్ హబ్ ను సందర్శించి ఒక రాత్రి విద్యార్థులతో బస చేసి వారితో మాట్లాడి వారి యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేనియెడల విద్యార్థులతో హైదరాబాద్ వెళ్ళే రోడ్డును దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ నాయకులు శ్రావణ్, వినయ్ అలాగే గజ్వేల్ నాయకులు వేణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జితాలకోసం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు ధర్నా.

### మిషన్ భగీరథ కార్మికుల 7 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల ఎం.కృష్ణ మాట్లాడుతూ

**అక్షర విజేత గద్వాల**
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం చింతరేవుల శివార్ లో మిషన్ భగీరథ ఐ ఎఫ్ టి యు కంపెనీ క్రింద పనిచేస్తున్న కార్మికులు గత 7నెలలగా నుండి పెండింగ్ లో ఉన్న తమ జీతాలను వెంటనే చెల్లించాలని , ప్రతి నెల 5వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ ప్లాంట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ యెక్క ధర్నాకు ఐ ఎఫ్ యు జిల్లా ఉప అధ్యక్షులు ఉప్పేరు గజ్జల కృష్ణ హాజరై పాట పాడుతూ. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు ఉన్న కాంట్రాక్టర్లు అధికారులు పట్టించుకోవడం లేదని, గత పాలకులు వీరిని గుమస్తాలుగా చూసారని నేటి ప్రభుత్వం అయిన జీతాలు పెంచి సక్రమంగా ఉద్యోగులకు ఈ ఎస్ ఐ సౌకర్యాలు, బోనస్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. 7నెలల నుండి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎట్లా గడుస్తాయన్నారు. ఎవరైనా జీతాలు హక్కులు అడిగితే నిర్ధాక్షిణ్యంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు , కాంట్రాక్టర్ బెదిరింపులకు గురిచేస్తున్నారాన్నారు . బోనస్ లు లేని కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు మాత్రమే అన్నారు. మాట్లాడి 7నెలల పెండింగ్ జీతాలు వేయించాలని కోరారు.కార్మికులు మా సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు . ధర్నా అనంతరం కాంట్రాక్టర్ మోహన్ సార్ కి సంబంధించిన సార్ వచ్చి రెండు రోజుల్లో మీ జీతాలు అకౌంట్లో వస్తాయి సామ్య విరమించుకోండి అని చెప్పగా ఎం. కృష్ణ ( కాంట్రాక్టర్ మోహన్ సార్) దగ్గర ఫోన్ మాట్లాడారు ఆయన గురువారం సాయంత్రం లోపు మీ కార్మికుల జీతాలు మీ కార్మికుల అకౌంట్లో జమయితాయి అని చెప్పగా ఒకవేళ గురువారం సాయంత్రం లోపు కార్మికుల అకౌంట్లో అమౌంట్ జమగాకపోతే శుక్రవారం ఉదయం సమ్మె ప్రారంభం చేసుకోవచ్చని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు దీనికి కార్మికులు అంగీకరించి సమ్మె విరమించారు ఈ కార్యక్రమంలో బి. లక్ష్మిరెడ్డి. జి.సురేష్ బి. రాములు. జంబయ్య. మౌలాలి. శ్రీను. ప్రకాశం.హనుమంతు. హుస్సేన్ భాష. లాలు. మహమ్మద్ భాష. జైపాల్. అశోక్. కృష్ణంరాజు.రంగన్న కిరణ్, బెమేష్ నరసింహులు, వెంకట్, గోపాలుకళ్యాణ్ అనుమంత్, వేరేష్, రాము తదితరులతో పాటు 70మంది కార్మికులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోయ్య సంగేం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని ఆర్థిక సహాయాన్ని అందించిన గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అభిమాని బోయ్య సంగేం కాలి నరాల్లో రక్తం గడ్డ కట్టుకపోవడంతో హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్ తక్షణమే ఆసుపత్రికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కార్యకర్తలకు అండగా ఉంటారని తెలియజేస్తూ తక్షణ సహాయంగా ఆర్థికంగా సహకారం అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కులగలణ చేసిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర మంత్రులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం తప్ప,ఆచరణలో ముందుకు పోవడం లేదు.

### బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజ్.

**అక్షర విజేత మల్దకల్:**
మల్దకల్ మండలం కేంద్రం బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు మంగళవారం మల్దకల్ మండలం కేంద్రం లో మాట్లాడుతూ బీసీ కులగనణ పై రాష్ట్ర మంత్రులు రోజు పేపర్ ప్రకటనలకే తప్ప ఆచరణలో ముందుకు పోవడంలేదు స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని డిమాండ్ చేశారు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగనన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42% శాతం పెంచుతామని కామారెడ్డి లో నిర్వహించిన బిసి డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందన్నారు. విద్య ఉద్యోగ రాజకీయాల బీసీ రిజర్వేషన్లు 29% నుంచి 50% పెంచుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు, బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని దానికి అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీలంతా పార్టీలకు కులాలకు అతీతంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని ఆలోచన



విరమించుకోవాలని, బీసీ కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్,నరేష్, రాజు పాల్గొన్నారు

## తిరుపతి లడ్డు ప్రపంచంలోనే ఒక చరిత్ర

### హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పది

### సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :**



అన్ని లడ్డులలో తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత ప్రపంచంలో దేనికి లేదంటే అతిశయోక్తి కాదు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రికా ముఖంగా మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డూదే తొలిస్థానం అన్నారు. కోట్లాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును నలుగురికి పంచి తాము స్వీకరించే భక్తుల నమ్మకాన్ని నేడు కొల్లగొట్టారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తగిన శిక్ష విధిస్థాడన్నాడు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. నేడు హిందూ సమాజం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు.

## ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలి ఖమ్మం నగరంలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఖమ్మం:-**
ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 195.00 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో 200.00 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ లో రెండు కోట్ల నిధులతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో కోటి 30 లక్షలకు డ్రైయిన్, కొన్ని రోడ్ల పనులు చేపట్టామని, అవి నేడు చివరి దశకు చేరుకున్నాయని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసుకున్నామని, టెండర్ పూర్తి చేశామని, త్వరలో ఆ పనులు పూర్తవుతాయని, వాటితో పాటు కేఆర్ ఫంక్షన్ హాల్ నుంచి స్కూల్ వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపన చేసుకున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో 2 నెలల కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం తీసుకొని అర్హులైన పేదలకు పంచడం జరుగుతుందని అన్నారు. దేవాదాయ, రెవెన్యూ భూములకు సంబంధించి ఎవరు పొజిషన్ లో ఉన్నా యుద్ధప్రాతిపదికన రిటర్న్ తీసుకోవాలని మంత్రి రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. అనంతరం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన జలగం నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, కరుణగిరి ప్రాంతాలలో మంత్రి మోటార్ సైకిల్ పై వీధి వీధి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు వరద బాధితులను సంపూర్ణంగా ఆదుకుంటామని, వరదల వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందజేస్తామని, ఆస్తి, పశు నష్టం జరిగిన వాటికి పరిహారాన్ని అందజేస్తామని అన్నారు. అధికారులు ముంపు ప్రాంతాల్లోనే సహాయక కేంద్రం, మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారికీ అందజేస్తామన్నారు. ముంపు వల్ల అపరిశుభ్రమైన ప్రదేశాలను పూర్తి




స్థాయిలో శుభ్రం చేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అధికారులు మరోమారు సందర్శించి, నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ పుష్పలత, మునిసిపల్ డిఇ ధరణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా,

### విద్యార్థి దశ చాలా కీలకం

**అక్షర విజేత గజ్వేల్ :**
మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, మరియు గజ్వేల్ షీటీమ్,భరోసా సెంటర్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి మరియు చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించవదు సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ కమల, అధ్యాపకులు, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది,గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, లావణ్య , కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్:**గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్ లో గల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కళాశాలలకు తలమానికంగా ఉన్న ఎడ్యుకేషన్ హబ్ లో అడ్మిషన్లు మరియు ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని,పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా,వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివినట్లయితే ఇంజనీరింగ్ వంటి కోర్సులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్ మెంట్ అయి, ఉచితంగా విద్యనభ్యసించవచ్చునని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్,అధ్యాపకులు వెంకటరమణ,ప్రకాష్,రాజిరెడ్డి, అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# నియోజకవర్గ వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**
కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారంనగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ , సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. చెరువుల సుందరీకరణచెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి.వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనంలా తీర్చిదిద్దాలి వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలివర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి. క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి...యువతను ప్రోత్సహించాలి.యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధిలో భాగంగా గాజులరామారం, ఎస్.ఆర్.నాయక్ నగర్, గోదావరి హోమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి.పార్కుల సుందరీకరణతో మెరుగైన జీవన ప్రమాణం...నియోజకవర్గం లోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి.జంక్షన్ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం...బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి.బతుకమ్మ ఘాట్ ల నిర్మాణంతో మరింత ఘనంగా పూల





పండుగ...మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గం లోని నీ ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలి. రహదారుల అభివృద్ధి... నియోజకవర్గ అభివృద్ధికి సూచిక... రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే ారు మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

# - సీడీపీఓ సరిత

**అక్షర విజేత గజ్వేల్ :**
పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సీడీపీఓ సరిత పేర్కొన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కుక్ మండలంలోని పాములపర్తి ప్రాథమిక పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వివరించారు. చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకుంటే తల్లులు , పిల్లలు పుష్టిగా ఉంటారని తెలిపారు. ఏ కాలంలో పండే ఆ పండ్లను తీసుకోవాలని, సీతాఫలం, జామ, అల్లనేరడి తదితర పండ్లను తీసుకోవాలని సూచించారు. అలాగే పప్పుదినుసులు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది లని చెప్పారు. చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధి, బిపిలాంటి వ్యాధులు దారిచేరవని చెప్పారు. మహిళలు మారాలని, తమకున్న భూమిలో కొంతభాగంలో చిరుధాన్యాలు, ఆకుకూరలను పండించుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, ఆరు బయట ఆహారాన్ని మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ అఫ్జల్, ,వైద్యాధికారి దీప, అంగన్వాడీ సూపర్ వైజర్లు డెబోర రాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖద్దీర్, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ పి.కిరణ్, వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు సంతోష,సుజాత, జైబూనిస, లబ్ధిదారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి గజ్జి రామకృష్ణ యాదవ్ కు ఖరారు అయినట్లేనా...?

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నామినేటెడ్ పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం శరవేగంగా భర్తీ చేస్తుంది. గత నాలుగైదు రోజుల క్రితమే రాష్ట్రంలోని అతి పెద్దదైన మార్కెట్ కమిటీయైన గడ్డి అన్నారంకు చిలుక మధుసూదన్ రెడ్డిని చైర్మన్గా నియమించిన విషయం విధితమే. ఇక నియోజవర్గ కేంద్రంలోని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖాళీగా ఉండడంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల చూపు మొత్తం మార్కెట్ కమిటీపైనే కేంద్రీకృతమై ఉందని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను త్వరత్వరగా భార్తీ చేసే ప్రక్రియల్లో నిమగ్నమై ఉంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్మెట్ మండలం నుండి ఇప్పటికే పలువురికి నామినేట్ పోస్టులు దక్కడంతో మిగిలిన మూడు మండలాల్లోనే వ్యవసాయ మార్కెట్ కమిటీపై తీవ్ర పోటీ నెలకొని ఉంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అత్యంత సన్నిహితుడైన కంబల్లపల్లి గురునాథ్ రెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దింతో రాజకీయ నాయకులందరూ చూపు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిపైనే ఉందని చెప్పాలి. ఇంకా ఈ వైస్ చైర్మన్ కు పోటీ కూడా తీవ్రంగానే ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు ఈ వైస్ చైర్మన్ పదవిపై నీలినీడలు తొలగిపోయినట్లేనని దాదాపు ఖరారు అయిపోయిందని సమాచారం అందుతుంది.



### ఎవరికి కేటాయిస్తారానే విషయానికి వస్తే ....?.

ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవ చేసిన వారికి కేటాయిస్తారా లేక ఇక్కడ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరిన నాయకుల కేటా ఇస్తారా అనే విషయంపై ఆలోచనలు ఉన్నప్పటికీ. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలలా నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేసులో ఉండడంతో ఇప్పటికే ఇబ్రహీంపట్నం మండలానికి చైర్మన్ పదవి దక్కుతున్నడంతో ఇక వైస్ చైర్మన్ యాచారం మండలానికే కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో పార్టీ కోసం, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డా గజ్జి రామకృష్ణ యాదవ్ కు వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని, ఇంకా చెప్పాలంటే దాదాపు ఖరారు అయిపోయినట్లేదని తెలుస్తుంది. ఎందుకంటే గజ్జి రామకృష్ణ యాదవ్ ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ గతంలో యాచారం మండలం వైస్ ఎంపీపీ గాను, ఇంకా ఇంచార్జ్ ఎంపీపీ గాను చేసిన అనుభవం ఉండడం. యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన కృషి ఎంతో ఉండడం. నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ గజ్జి రామకృష్ణ యాదవ్ కె వైస్ చైర్మన్ పదవి కట్ట బెట్టాలనుకోవడం బలం చేకూరి అంశాలు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటే ఉంటూ ఆయన గెలుపులో కష్టపడి పని చేయడం క్రియాశీలక పాత్ర పోషించడం వంటివి గజ్జి రామకృష్ణ యాదవ్ కు అనుకూలించే అంశాలు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు యాచారం మండలానికి చెందిన నాయకులేవ్వరికీ చైర్మన్ గాని, వైస్ చైర్మన్ గాని పదవులు దక్కకపోవడం గమనార్హం. దీంతో ఎమ్మెల్యేకు సన్నిహితంగా ఉండి, సామాజిక సేవ కార్యక్రమాలలో ముందుండే గజ్జి రామకృష్ణ యాదవ్ కే వైస్ చైర్మన్ పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నెల రోజుల వ్యవధిలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులను భర్తీ చేసే యోచనలో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.



## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన దోనకల్ కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సునీల్ యువసేన నాయకులు బాస మల్లికార్జున్, చింత కింది రవి, జిన్నా, పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్యను కలిసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నరసయ్యను నియామకంచేయడం పట్ల రైతుల్లో హర్షతి రేఖాలు వ్యక్తం అవుతున్నాయని దోనకల్ గ్రామ కాంగ్రెస్ సునీల్ యువసేన నాయకులు పేర్కొన్నారు. నిత్యం సేవాభావం చేసే వ్యక్తికి కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవి అందించడం పట్ల రైతుల అభివృద్ధికి పాలెపు నరసయ్య చిత్తశుద్ధితో కృషి చేస్తారని దోనకల్ గ్రామ కాంగ్రెస్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి యువసేన నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుట్కా మాఫియా సూత్రదారి ఎవరు...?

**-నగరంలో విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు**
**-పోలీస్ స్టేషన్ చుట్టురా గుట్కా అడ్డాలు**
**-మామూళ్ళ మత్తులో అధికారులు**








**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గుట్కా విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. గుట్కా విక్రయాల అడ్డాలు నగరంలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే ఉన్నా పోలీసులు అటు వైపు వెళ్లడకపోవడం పట్ల మామూళ్ళు ముట్టచెబుతున్నారనే విమర్శలున్నాయి. చిన్న చిన్న కిరాణ దుకాణాలలో గుట్కా విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తున్నా పోలీసులు అసలు సూత్రదారులను పట్టుకోవడంలో విఫలమౌతున్నారు. గోదాములలో గుట్కా ప్యాకెట్లను నిల్వ చేసి విక్రయాలు జరుపుతున్న విషయం స్థానిక పోలీసు అధికారులకు తెలిసినా వాటి జోలికి మాత్రం వెళ్లడం లేదు. నగరంలోని 1,2,3వ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్కా ప్యాకెట్లను గోదాములలో నిల్వ చేసుకుని యథేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు. నగరంలోని 1వ పరిధిలో ఇద్దరు గుట్కా డీలర్లు, 2వ టౌన్ పరిధిలో ఇద్దరు గుట్కా డీలర్లు, 3వ టౌన్ ప్రాంతంలో ఒక పేరు మోసిన గుట్కా విక్రయదారుడు గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న విషయం అందిరికి తెలిసింది. గతంలో వీరిపై కేసులు నమోదయ్యాయి. స్థానికంగా గల్లీలలో బహిరంగంగా కిరాణా దుకాణాలలో గుట్కాను బహిరంగంగా విక్రయిస్తున్నారు. అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో గుట్కా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. గుట్కా వ్యాపారులు అధికారుల చేతులు తడుపుతున్నారనే విమర్శలున్నాయి. జిల్లాలో గుట్కా దందా మూడు సంచులు ఆరు ప్యాకెట్లుగా యథేచ్ఛగా సాగుతుంది. గుట్కా వ్యాపారులకు ముందస్తుగానే అధికారులు తనిఖీలకు వస్తున్నట్లు సమాచారం అందుతుందనే విమర్శలున్నాయి. గుట్కా రేట్లు కూడా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గత ఆగస్టు 27న రాత్రిన స్థానిక ఆర్ఆర్ చౌరస్తాలో రెండవ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. అక్కడ ఎర్టీగా కారులో తరలిస్తున్న లక్షా 20 వేల విలువైన గుట్కా పట్టుబడింది. స్థానిక రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలోనే ఓ షాపింగ్ కాంప్లెక్స్ యజమాని నుంచి కొనుగోలు చేసిన గుట్కాను నాందేడ్ కు తరలిస్తుండగా పట్టుబడింది. స్థానికంగా మైనార్టీ ప్రాంతంలో అద్దె ఇళ్ళలో గోదాములను నిర్వహిస్తూ ఇక్కడి నుంచే గుట్కా దందాను ఆపరేట్ చేస్తున్నాడు. నిషేదంకు ముందు అతనికి సంబంధించిన ఒక ప్రైవేట్ గెస్ట్ హౌజ్ లో గుట్కాను నిల్వ చేసి దందా చేసిన విషయం పోలీసులందరికీ తెలిసిందే. స్థానికంగా ప్రార్థన మందిరం వెనుక ఉన్న కిరాణా షాప్ అడ్డాగా గుట్కా దందా నడుస్తోంది. ఇప్పటి వరకు పదిసార్లు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినా దందా మాత్రం నిరాటకంగా సాగుతుంది. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ తతంగం బహిరంగంగానే నడుస్తుంది. అక్కడ కొన్ని సంవత్సరాలుగా తిష్ట వేసిన ముదుర్లు మామూళ్ళు తీసుకుని గుట్కా దందా గురించి బయటకు పొక్కనీయరన్నది బహిరంగ రహస్యం. ఇప్పటికైనా పోలీసు కమిషనర్ స్థానిక పోలీస్ స్టేషన్ ఏరియాలో జరుగుతున్న గుట్కా నిల్వలపై నిఘా వర్గాల ద్వారా నజర్ వేసి అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## హైడ్రా రాష్ట్ర ప్రజలు క్షేమంగా, సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**అక్షర విజేత గజ్వేల్:** అక్రమార్కుల గూండెలో రైలు పరుగేస్తూన్న హైడ్రా రాష్ట్ర ప్రజలు క్షేమంగా, సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం ప్రయోగంతో జంట నగరాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మంచిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ శునకానందం పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి జంటనగరాలు జలమయం అవుతుండగా, ఆ పాపం రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ కే తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ కబ్జాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కబ్జాలు, అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పై దుమ్మెత్తిపోస్తున్నట్లు విమర్శించారు. అయితే వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆత్మ రక్షణలో పడి ప్రజలను రెచ్చగొడుతూ తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అలాగే వైద్యం, సాగునీరు తదితర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు, కేటిఆర్ ఆరోపణలు సిగ్గుచేటని, తామేదో రాష్ట్రాన్ని ఉద్ధరించినట్లు బిల్డప్ ఇవ్వడం తగదని నిలదీశారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను దిక్కులేని వారు చేయగా, ప్రజలు వారి అవినీతి అక్రమాలను గ్రహించి బుద్ధి చెప్పినప్పటికీ సిగ్గు రాలేదని అన్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలతో జరిగిన నష్టాలను సైతం కాంగ్రెస్ ఖాతాలో వేస్తున్నట్లు ఎద్దేవా చేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ భూములు, సహజ వనరుల సంరక్షణకు హైడ్రాను గ్రామాలకు విస్తరించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారకాంక్ష తప్ప మరోటి లేదని, అయితే వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్యాప్తు వేగవంతం చేసినందునే అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను రెచ్చగొట్టి చెప్పు చేతుల్లో ఉంచుకుంటు%శీ%డగా ప్రజలు మాత్రం వారి మాటలను విశ్వసించడం లేదని వివరించారు.

# 60 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం



**అక్షర విజేత నేలకొండపల్లి**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని కొంగర క్రాస్ రోడ్డు మీదుగా బియ్యం తరలిస్తున్న లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా లారీ పట్టుబడింది. దాదాపు 60 క్వింటాళ్ల బియ్యం ఉండగా, రేషన్ షాపుల నుంచి తీసుకెళ్తున్నారా, లేదా అని తేల్చేందుకు సివిల్ సప్లయీస్ అధికారులకు అప్పగించారు.

## వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ గా గడ్డం నర్సారెడ్డి నియామకం జరిగింది. నూతనంగా వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గడ్డం నర్సారెడ్డి నియామకం కావడంతో వేల్పూర్ మండలంలోని వాడి, పచ్చలనడ్కుడ కూడ గ్రామాలకు చెందిన జిల్లా కిషన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కర్ గంగాధర్, సొసైటీ డైరెక్టర్ నరసారెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి లింగేష్, నరేష్, వాడి గ్రామానికి చెందిన బద్దం మహేందర్, రమేష్, మహేందర్, వేణు, కాంగ్రెస్ నాయకులు సోమవారం స్వయంగా వైస్ చైర్మన్ స స్వగృహానికి తరలివెల్లి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేల్పూర్ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకం అయిన గడ్డం నర్సారెడ్డికి తమ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అభివృద్ధికి అందిస్తామని, వాడి, పచ్చలనడ్కుడ కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సులు పెంచి మహిళలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి



**అక్షర విజేత, ఆర్మూర్ :**
తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి. గోదావరి కోరారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అధిక బస్సులు పెంచి, మహిళలకు ఇబ్బందులు కలగకుండా, సురక్షితమైన ప్రయాణం చేసేలా వెంటనే అమలు చేయాలని ఆర్టిసి ఎం.డికి, వినతి పత్రం అందజేశారు. అధిక బస్సులు ఏర్పాటు చేయకుండ, ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం వల్ల, బస్సుల్లో అధిక సంఖ్యలో ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతే కాకుండా దీంతో మహిళలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని, ఉచిత బస్సు పథకం వృధా అవుతుందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, డిఎం స్పందించి అధిక బస్సులు ఏర్పాటు చేసి, మహిళలు సురక్షితంగా ప్రయాణం బస్సుల్లో ప్రయాణించేలా సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు. లేనియెడల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి. గోదావరి హెచ్చరించారు.

## ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**అక్షర విజేత గజ్వేల్:**
ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం గజ్వేల్ పట్టణంలో సిద్దిపేట జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు ఆధ్వర్యంలో గజ్వేల్ లో విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల కళాకారులు కూడా వరద బాధితులకు తమ వంతు సాయం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి ముందుకు రావడం జరిగింది జిల్లాలో ఉన్న నిరుద్యోగ కళాకారులు అందరు కూడా. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్నారని, సేకరించిన విరాళాలను త్వరలోనే హైదరాబాద్ రవీంద్రభారతిలో అన్ని జిల్లాల కళాకారులతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రుల ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి కింద సీఎం కి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసుతోపాటుగా సీనియర్ కళాకారులు కుంచెం శ్రీనివాస్, భుజంగం. ప్రసాద్, సోము, నరేష్, బాబు, పూదరి ప్రవీణ్, అక్కారం స్వామి, అక్కారం లక్ష్మణ్, అక్కారం నరసింహులు, బి సిరియాలు, రాజేందర్,అక్కారం ఎల్లం, చిన్న లక్ష్మణ్, తదితర కళాకారులు పాల్గొన్నారు.



# ఐకమత్యం మహాబలం అందరం కలిసి ఉంటే ఏదైనా సాధించగలం బత్తుల సిపిఎం పార్టీ లక్ష్మీపురం కార్యదర్శిగా గుంటుక కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక

అక్షర విజేత బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో సిపిఎం పార్టీ మహాసభ జరిగింది ఈ సభలో కార్యదర్శిగా గుంటుక కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు. పాల్గొని జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం సామాన్య ప్రజల పైన వారాలు మోపుతున్నారని కార్మిక హక్కులని కాల రాస్తున్నారని 29 కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి కార్మికుల్ని యజమానికి బానిసలుగా చేసే కుట్రతో భాగంగా కార్మిక హక్కుల్ని సవరిస్తు న్నారని అదే కాక 8 గంటల పనిని 12 గంటలకి మారుస్తున్నారని నిరుద్యోగం పెరిగిపోతుందని ఉన్న ఉద్యోగులని తొలగిస్తున్నారని. పారిశ్రామిక ఫ్యాక్టరీలు మూతపడే పరిస్థితికి తీసుకొస్తుందని దేశవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో జాబు కార్డులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఉపాధి కార్మికులకు పనిలేకుండా చేయాలనే ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు ప్రజల పైన మోపుతున్నారని నిత్యవసర సరుకులు కొనుక్కొని తినే పరిస్తితి లేదని ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం వ్యవసాయ కార్మికులు రైతులు ఇతర కార్మికులందరూ ఏకమై పోరాటంలోకి ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు ప్రభుత్వం ఆస్తుల్ని కార్పొరేటు శక్తులకి గుండుగుస్తాగా అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు



పోరాటాలకు ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. లక్ష్మీ పురం చుట్టూ ఐటిసి పి ఎస్ పి డి ఫ్యాక్టరీ కి సంబంధించిన గోడంములు విపరీతంగా ఉన్నాయని అట్టల ఫ్యాక్టరీలు వాటి వల్ల కాలుష్యం ప్రజల అనారోగ్యానికి గురి అవుతున్నారని క్యాన్సరు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని అందుకు ఆ గ్రామ ప్ర జలుకు గోదావరి మంచినీళ్లు లక్ష్మీపురానికి అందించాలని ఐటీసీ పిఎస్పీడీ మేనేజ్మెంట్ ఆ రకమైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రజల ప్రాణాలని కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో నాగులు సాయి నాగేశ్వరరావు రమేష్ గణేష్ రాజేష్ తాటి వెంకటేశ్వర్లు సామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు వల్ల చాలా ఉపయోగం - మండల వ్యవసాయాధికారి డాక్టర్ నాగేందర్ రెడ్డి

అక్షర విజేత

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల మర్కుక్ మండల ప్రాంత రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి టీ.నాగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల కేంద్రంలో గల రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయంలో ఎఫ్.పి.సి కమిటీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొరత లేకుండా ఎరువులు చౌక ధరలకే అందుబాటులో ఉంటున్నాయంటే దానికి ప్రధాన కారణం రైతు ఉత్పత్తిదారుల సంఘమనే చెప్పొచ్చనీ అంతేకాకుండా నాణ్యమైన విత్తనాలు తక్కువ ధరలకే దొరుకుతున్నాయంటే కూడా ఫర్టిలైజర్ లో ఎలాంటి కల్తీ లేని మందులు ఎరువులు విత్తనాలు ప్రభుత్వ సమన్వయంతో మార్క్ఫెడ్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచడం శుభ పరిణామన్నారు. ఈ ఎఫ్ పి. సి ఏర్పాటు వల్ల రైతులకు అన్ని విషయాల పట్ల



అవగాహన కల్పించడంతోపాటు స్వయంగా వారే యజమానులుగా భావించి ఆనందంగా ఆత్మగౌరవంతో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు మంద నాగిరెడ్డి, హనుమంత రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సంతోష్, పాల్గొన్నారు.

# మహేశ్వరం ల్యాబ్ లో కి శస్త్ర చికిత్స కు అధునాతన పరికరాలు

## మహేశ్వరం ప్రభుత్వాసుపత్రికి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దాతృత్వం





అక్షర విజేత మహేశ్వరం

విద్య, వైద్యం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మరోసారి దాతృత్వం చాటుకున్నారు. మహేశ్వరం ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ కి అవసరమైన సెల్ కౌంటర్, సెమీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. కేఎల్ఆర్ , ట్రస్టు ద్వారా ఆధునిక యంత్రా పరికరాలకు ఆర్డర్ ఇచ్చామని త్వరలోనే ఆస్పత్రికి వస్తాయని డాక్టర్ సిద్దిక్ తెలిపారు. మంచినీటి వసతితోపాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేఎల్ఆర్, హామీ ఇచ్చారని... విడతల వారీగా రోగులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని వైద్య బృందం తెలిపింది. ఏళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీససౌకర్యాలు కల్పించేందుకు పాలకులు పట్టించుకోలేదని కేఎల్ఆర్, అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో విద్య, వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత పెరిగిందన్నారు. తన మహేశ్వరం నియోజకవర్గంలో వైద్య, విద్యా సదుపాయాలను పెంచేందుకు కృషి చేస్తానని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, భరోసా ఇచ్చారు. ఇప్పటికే లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఏపీజే అబ్దుల్ కలాం, ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు కేఎల్ఆర్, అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన జాపిరి మహేష్ అనే వ్యక్తి ఇటీవల మరణించారు. ఈ విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 10వేల ఆర్థిక సాయం వేల్పూర్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి బాధితు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలి



అక్షర విజేత మహేశ్వరం



ఇంటింటా పోషకాహార సంబరాలలో భాగంగా మహేశ్వరం గ్రామ పంచాయితీ నందు అంగన్వాడి కార్యకర్తలకు , టీచర్స్ కి , పిల్లలకు, మరియు బాలింతలకు పోషకాహారం గురించి వాటి విలువలను గురించి వివరించారు. మనం ఆరోగ్యం గా ఉండాలంటే మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి అని తెలిపారు. ఇందులో ఎంపీడీఓ శైలజా రెడ్డి , సీడి పీఓ మరియు సిబ్బంది, పంచాయితీ సెక్రటరీ , మహిళలు, మరియు పిల్లలు పాల్గొన్నారు.

# బాబోయ్ కుక్కలు

## భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు పట్టించుకోనిఅధికారులు

అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పలు ప్రాంతాల్లో కుక్క ల బెడద ఎక్కువవుతోంది కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలోని పలు కాలనీలో పాటు పలు మండల కేంద్రా గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బందించి ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది కుక్కలు దాడులు చేస్తున్నాయని పిల్లలను పాఠశాలకు పంపడం వల్ల భయం ఆందోళనకు గురవుతున్నామని. ప్రజలు మూగజీవాలు పశువులు రహదారులపై వెళుతుంటే కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి అని ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెం బడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్కు వెళ్లే వారు కుక్కల బారిన చూసి భయపడుతున్నారు గ్రామంలో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు సుమారు వెయ్యి పైగా వరకు కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉందిఅని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# డ్రాక్వా గ్రూప్ స్వయం సహాయక సంఘాల మహిళలకు
# నాబార్డ్ సంస్థ సహకారం

**అక్షర విజేత మహేశ్వరం**

కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని దుబ్బచర్ల గ్రామంలో నాబార్డ్ సంస్థ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సందర్శించిన రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా మహేశ్వరం మండలం దుబ్బచెర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం (డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, సందర్శించి మాట్లాడుతు ఈ ఉచిత శిక్షణ,శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలు 20 రోజులపాటు ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 3:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకోవాలని



అన్నారు ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ శ్రీమతి ప్రేమలత, దుబ్బచర్ల గ్రామ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, గ్రామాస్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ మహెూత్సవాలు

**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

మత శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందుకు వెళు తుంది. ఇందుకోసమే ఏటా పోషణ అభియాన్ పేరిట మహెూత్సవాలను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా నారాయణఖేడ్, మానూర్ కేంద్రాలలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో డి బ్ల్యు ఓ లలిత కుమారి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత శిశువు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ముందుకు వెళుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారి యొక్క బరువును దూకి కుంటున్నామన్నారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారం పై అవగాహన చిన్నారులకు అన్న ప్రసన్న, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణీ లా నామీదతో పాటు పరీక్షలు వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందన్నారు. పోషణ మహెూత్సవాలు విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యచరణలు రూపొందిస్తుందన్నారు. చిన్నారుల బరువు జబ్బు చుట్టుకొలతల తీసుకోవడం కొలతల వివరాలు రిజిస్ట్రే లలో



నమోదు చేయడం పిల్లల పెరుగుదల పర్యవేక్షణ చేయడం ఎన్ హెచ్ టి ఎస్ లో నమోదు చేయడం పోషణ ట్రాక్టర్ లో నమోదు చేయడం చేస్తారన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్న, పిల్లలకు అక్షరాభ్యాసం, నిర్వహించారమన్నారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ సుజాత, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం.తుర్కయంజాల
# రైతు సేవ సహకార సంఘం 51వ మహాజనసభ ఎమ్మెల్యే మల్ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రొక్కం సత్తి రెడ్డి గార్డెన్స్ లో మంగళవారం ది తుర్కయంజాల రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ 51వ మహాజనసభ సర్వసభ్య సమావేశం రాష్ట్ర టిఎస్సిఏబి వైస్ చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవా సంఘం అధ్యక్షులు కొత్తకుర్మా సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. తుర్కయంజాల్ రైతు సేవ సంఘం సెక్రెటరీ వై.రాందాస్ మొదట సమావేశంలో ఎజెండా అంశాలు, చర్చనీయాంశాలు, సంఘంలోని ఖర్చులు, జామ, రాబడి లాంటిపలు విషయాలు చదివి వినిపించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వం కంటే కూడా రైతులు అభివృద్ధి చెందాలనేద్దేశంతో రైతులకు రుణమాఫీ, రైతు భరోసాతో రైతుకు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి, రైతు బీమా పథకాలను అందిస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చాలామంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందుతుందన్నారు. టిఎస్సిఏ బి వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే, అభివృద్ధి చెందేటట్లు పలు పథకాలు ప్రభుత్వం తీసుకువచ్చిందని, రైతు సేవా సంఘంలో ఎక్కువ మొత్తంలో రైతులకు రుణాలు ఇచ్చి వాళ్ళ అభివృద్ధికి దోహదపడుతూ, అన్ని విధాల సహకారాలు అందిస్తున్నామన్నారు. నూతన సభ్యుల సభ్యత్వం ఆమోదించడం జరిగిందని, 23-24 సంఘ ఆర్థిక సంవత్సర సభ్యుల డివిడెంట్ ప్రకటించి చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్






నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి 7 లక్షల ఎల్ వో సి అందజేసిన
## ఎంపీ సురేష్ షేట్కార్



**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

జుక్కల్ నియోజకవర్గం డోంగ్లీ మండల్ పట్టణ నికి చెందిన సుశాంత్ పటేల్ బ్రెన్ టిమర్ సమస్య రావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం (7 లక్ష )రూపాయలు ఖర్చు వస్తుంది అని వైద్యులు తెలుపడంతో బాధితురాలికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సంప్రదించగా తక్షణమే స్పందించి సీఎం సహాయనిది సహాకారంతో బాధితుడికి సుశాంత్ పటేల్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 7 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ అందించారు. ఈ కార్యక్రమంలోనాగేష్ షేట్కార్ , బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన గుఱ్ఱపు
## మచ్చేందర్ ఫౌండేషన్ అక్షర విజేత,నారాయణఖేడ్ :

**అక్షర విజేత,**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని పోమ్యనాయక్ తండ కు చెందిన ధారావత్ బూలీ బాయి వాళ్ల కుమార్తె హిందూ భాయి భర్త కూడా కొద్ది రోజుల క్రితం చనిపోవడం వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించి వారికి కుటుంబానికి అండగా ఉంటానని గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ ధైర్యాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో నాగిరెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్, తాండ పెద్దలు దేవసూత్ సాగర్ , రాందాస్ , జగరాం, అన్సీబాయ్ తదితరులు పాల్గొన్నారు.



## వరదలకు కొట్టుకుపోయిన వంతెన

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గమధ్యంలో వర్షాకాలంలో భారీ వర్షాలు కురవడం, వరద నీటి ప్రవాహానికి రైల్వే స్టేషన్ కు మార్గమధ్యంలో గల వంతెన రెండు దపాలుగా కొట్టుకుపోయింది. ఇంజనీరింగ్ పర్యవేక్షించకపోవడం, కాంట్రాక్టర్లు లాబపేక్ష ఆశించి నాణ్యతలేని పనులు చేపట్టడం, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మకు కావడం, రైల్వే స్టేషన్ మార్గమధ్యలో గలవంతెన రెండుసార్లు వరద నీటి పహానికి కొట్టుకుపోయింది. దీంతో రైల్వే స్టేషన్ కు, ప్రయాణికులు గాని, రైల్వే స్టేషన్ వైపు గల పంటలను పండించే రైతులు వెళ్లలేని పరిస్థితి నెలకొని, రాకపోకలు నిలిచిపోయి నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిజెపి ఎంపీ గా జిల్లా ప్రజలు, రైతులు ఎంపీ ధర్మపురి అరవింద్ ను రెండుసార్లు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది. ప్రయాణికుల, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మోర్తాడ్ రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గమధ్యంలో వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన వంతెన, పున నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, నాణ్యతతో కూడిన వంతెన నిర్మాణాన్ని నిర్మింపజేసి, ప్రయాణికులు, రైతులు వెళ్లే విధంగా కృషి చేయాలని మండల వాసులు కోరుతున్నారు. అంతేకాకుండా మోర్తాడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నుండి తాత్కాలికంగా రైల్వే విద్యుత్ ఉపకేంద్రం కొరకు రోడ్డును నిర్మించి సౌకర్యం కల్పించాలని మండల వాసులు కోరుతున్నారు. అంతేకాకుండా నిజామాబాద్ నుండి పెద్దపల్లి వరకు, పెద్దపల్లి, జగిత్యాల నుండి ముంబాయి వరకు, జగిత్యాల్ నుండి హైదరాబాద్ వరకు, రైళ్ల రాకపోకలు కొనసాగేలా జిల్లా ఎంపీ ధర్మపురి ప్రత్యేక దృష్టి సారించి కృషి చేయాలని వివిధ మండలాల ప్రయాణికులు, రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించి, అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కృషి చేస్తూ, ముచ్చటగా మూడవసారి గెలుపొందాలని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ మోర్తాడ్ రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గమధ్యంలో కొట్టుకుపోయిన వంతెన నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయించి, వంతెన నిర్మాణం పనులు చేపట్టాలని వివిధ మండలాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు.....

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,

## సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**మద్దతు ధరపై చివరి గింజ వరకు పెసర్లను కొనుగోలు చేయాలి.**

**-టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్,**

**సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

అక్షర విజేత ఖమ్మం:-

మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరం తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుమాట్లాడుతూ,కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారుఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్ద మద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కాటమయ్య రక్షక కవచం కిట్టు వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు పరిశీలన మ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ సాధు రమేష్ రెడ్డి,ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమాలత, కార్పొరేటర్ లు,ఎక్సైజ్,ఆర్ అండ్ బి., మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా

అక్షర విజేత ఏర్గట్ల :

బాల్కొండ నియోజకవర్గ మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామ శివారులో ఐదుచేతుల పోచమ్మ గుడి వద్ద గల తీగల వాగు నుండి నిత్యం అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. తీగల వాగు ప్రవహిస్తున్నప్పటికీ అక్రమార్కులు ఐదు చేతుల పోచమ్మ మందిరం వద్ద నుండి ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత తాహసిల్దార్ గాని, పోలీస్ శాఖ అధికారులు గాని, చూసిన చూడనట్లుగా, తెలిసిన తెలియనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానిక వాసులు అధికారుల తీరు పట్ల ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. తీగల వాగులో వర్షపు నీరు ప్రవహిస్తున్నప్పటికీ ఐదు చేతుల పోచమ్మ గుడి వద్ద మోటారు ఏర్పాటు చేసి, పైప్లైన్ తో నీటిని తోడిస్తూ వినూత్న రీతిలో అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల మర్మమేమిటోనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, అధికారులతీరు మాత్రం మారడం లేదని, అందుకు అక్రమ ఇసుక రవాణా నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం అక్రమ ఇసుక రవాణా చేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని, అధికారులకు ముడుపులు అందడం వల్లే అక్రమ ఇక్కడ రవాణా ఇష్ట రాజ్యాంగ జోరుగా కొనసాగుతుందని వాపోతున్నారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు వాగులో జోరుగా ఇసుక మేటలువేశాయి ఇదే అదనుగా భావించిఇసుక రవాణా చేస్తూ అక్రమ ఇసుకలు నిలువ చేసి, నిల్వలనుండి ప్రతిరోజు 12 టైర్ల, 16 టైర్ల భారీ వాహనాలలో ఉదయం రాత్రి అనే తేడా లేకుండా నిర్మల్, జగిత్యాల పలు జిల్లాలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడితే అక్రమ వ్యాపారాలు నియంత్రణ జరుగుతుందని ,ఆశించిన ప్రజలకు నూతన ప్రభుత్వ పాలనలోనూ అక్రమాలు జరగడం పట్ల స్థానిక కొందరు రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల వాసులు అక్రమ ఇసుకరావాలా పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా తరలింపు వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి, రైతులు పంటల సాగు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయా చుట్టుపక్కల ప్రాంత రైతులు అక్రమ ఇసుక రవాణా పట్ల, వెనుక అధికార పార్టీ నాయకులు కొమ్ము కాయడం వల్ల కొనసాగుతుందా, లేక అధికారులే కొమ్ము కాస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారంలోకి వచ్చి 9 నెలలు గడవకముందే మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలలో అక్రమ ఇసుక రావాణ గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మనకు ఇసుక రవాణాకు ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని, అక్కడ నిల్వచేసిన ఇసుక నిల్వలను సిజ్ చేయాలని, సీజ్ చేసిన ఇసుక నిల్వలను వేలం వేయాలని, మళ్లీ అక్రమ ఇసుక రవాణా జరగకుండా అధికారులు కఠినచర్యలు చేపట్టాలని, ప్రోత్సహిస్తున్న అధికారులపై సైతం కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు, చుట్టుపక్కల వాసులు కోరుతున్నారు. ఒకవేళ నాయకుల పైరవీలు అక్రమాలను ప్రోత్సహిస్తే నష్టం జరిగే అవకాశాలు, ప్రజల్లో అసంతృప్తి సైతం నెలకొంటుందని కొందరు స్థానికులు, చుట్టుపక్కల వాసులు పేర్కొంటున్నారు.






# ఎల్ఓసి అందజేత

అక్షర విజేత, మోర్తాడ్ : మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబ సభ్యులైన సిహెచ్. రమేష్ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ధర్మోరా గ్రామానికి చెందిన ఆయన కుటుంబం అతి నిరుపేద కుటుంబం కావడం, విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి వెంటనే సిహెచ్ రమేష్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2లక్షల 50వేల ఎల్ఓసి ని అందజేసారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, కుటుంబ సభ్యులతోపాటు, పద్మశాలి సంఘ సభ్యులు, గ్రామస్తులు సైతం ధన్యవాదాలు తెలిపారు.




CHIEF MINISTER'S OFFICE

# అధ్యాపకులు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

అక్షర విజేత, మోర్తాడ్ :

దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గాంధీజీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వామ్యం చేయడం దీని ముఖ్య ఉద్దేశమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.పెద్దన్న, టీ.ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి వైస్ ప్రిన్సిపాల్ మద్రిపల్లి భూపతి లు అన్నారు. సెప్టెంబర్ 24, 1969 సంవత్సరంలో గాంధీ సత జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సేవలు చేయడం, అందులో భాగంగా మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గాంధీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, ఆధ్యాపక బృందం, పరిశుభ్రత, పచ్చదనం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులతో స్థాపించి, విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, క్రీడలలో రాణించే విధంగా విద్యాబోధన చేస్తూ, మరొక పక్క గ్రామాలను దత్తత తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు వాలంటీర్లుగా ఏర్పాటు చేసి, అధ్యాపక బృందం సభ్యులు, గ్రామాలలో పరిశుభ్రత, చెత్త చెదారం, మురుగు కాలువల శుభ్రం, ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రత పనులు చేపట్టడం లాంటి సామాజిక సేవలు నిరంతరం కొనసాగిస్తున్నారని వారు కొనియాడారు. మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాలంటీర్లు, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు చేపట్టడం నియమన్నారు. సమాజ సేవలో వాలంటీర్లు పునర అంకితం కావాలని, ఎన్.ఎస్.ఎస్ ఎన్సిసి, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, భూకంపాలు లాంటివి వచ్చిన సందర్భంలో సామాజిక సేవలు కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ ఓ బి సి స్టేట్ వైస్ చైర్మన్ గా హారిక నాయుడు

## -హారిక నాయుడుకి మంత్రి పొంగులేటి అభినందనలు.

**అక్షర విజేత ఖమ్మం :-**
జిల్లాకు చెందిన అడపా హారిక నాయుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ గానియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని హారిక అందుకున్నారు. హారికను మంత్రి పొంగులేటి అభినందించి తన ఆశీస్సులను అందజేశారు. పదవికి న్యాయం చేయాలని సూచించారు.



# మతతత్వ శక్తులను ఎదుర్కోవాలి

## -ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలి









**అక్షర విజేత, నిజామబాద్ ప్రతినిధి :**
ఆసిఫాబాద్‌లోని గిరిజనులు, ముస్లింలు మతతత్వ శక్తులను ఎదుర్కోవాలని, శాంతియుత సంబంధాలను పునరుద్ధరించుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. మంగళవారం జైనూర్ ముస్లిం ప్రతినిధులతో హైదరాబాద్ లోని సచివాలయంలో జరిగిన సమావేశానికి హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎమ్మెల్సీ విట్టల్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 4న జైనూర్‌లో చెలరేగిన మతపరమైన అల్లర్లను పరిష్కరించడంపై చర్చలు జరిపి ఇరువర్గాలు తమ విభేదాలను పరిష్కరించుకుని, శాంతియుతంగా కలిసిమెలిసి ఉండేలా ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ముస్లిం, గిరిజన నాయకుల మధ్య జరిగిన సంఘటన చాలా దురాదృష్టకరమని ఖండించారు. ఇరువర్గాల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు ఈ సంఘటన ఉపయోగించుకోని కొన్ని పార్టీలు అల్లర్లను ప్రేరేపించడం వంటి అంశాలను వారు ఖండించారు. శతాబ్దాలుగా తమ బంధానికి ప్రధానమైన శాంతి సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవాలనే తమ నిబద్ధతను నేతలు వ్యక్తం చేశారు. ఇటీవల తమ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలపై ముస్లిం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ రెండు వర్గాల మధ్య సామరస్యం చెక్కుచెదరకుండా ఉండేలా స్థానిక స్థాయిలో ఏవైనా విభేదాలను పరిష్కరించుకోవాలని సంఘం నాయకులు తమ ఉద్దేశాన్ని పునరుద్ఘాటించారని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఉట్నూర్, జైనూర్‌లోని గోండు ఆదివాసీ నాయకులతో సమావేశమైన మంత్రి సీతక్క తాను స్థానికంగా తెలుసుకున్న అంశాలను సమావేశంలో వివరించారు. గిరిజన సమాజానికి ముస్లింలతో లేదా మరే ఇతర గ్రూపుతో శత్రుత్వం లేదని ఆమె హామీ ఇచ్చారు. గోండు గిరిజనులు వారి గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వారి జీవనోపాధిపై దృష్టి సారించే శాంతియుత వర్గమే గోండు వర్గమని ఆమె అభివర్ణించారు. ముస్లిం, గిరిజన నాయకులు ఇద్దరూ గతంలో ఉన్నట్లుగానే, ఒకరి సంప్రదాయాలు మరొకరు గౌరవించుకోవడానికి, రక్షించుకోవడానికి ప్రభుత్వం రక్షణగా ఉంటుందని అన్నారు. శాంతిభద్రతల ప్రయత్నాలను పటిష్టం చేయడం, భవిష్యత్తులో మతపరమైన గొడవలు నిరోధించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం, గొడవలు అశాంతిని సృష్టించి లబ్ధి పొందే వారిని ఎంతటి వారైనా ప్రభుత్వం క్షమించదు వారిపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. సెప్టెంబరు 4న ఘర్షణలు చెలరేగినప్పటి నుంచి గోండు గిరిజనులకు, ముస్లిం సమాజానికి మధ్య శాంతిని నెలకొల్పేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చురుకుగా కృషి చేస్తోందన్నారు. మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు గిరిజన నాయకులతో సమావేశమైన అనంతరం వివాదానికి గల కారణాలు, శాంతి భద్రతల పునరుద్ధరణకు చేపట్టిన చర్యలను వివరిస్తూ ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించారు. అల్లర్లలో నష్టపోయిన వారికి పరిహారం అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజల సొమ్మును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ నష్టపరిచిన సొమ్మును వారి ద్వారానే రికవరీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినా ఇప్పుడు ఇరు వర్గాల మధ్య చర్చలద్వారా సమస్యలను పరిష్కరించడం ద్వారా మత సామరస్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లిం, గిరిజన వర్గాల వృద్ధులు, యువత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్నారని షబ్బీర్ అలీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాల విజయం దేశవ్యాప్తంగా మతపరమైన ఉద్రిక్తతలను పరిష్కరించడానికి ఒక నమూనాగా ఉపయోగపడుతుందని అన్నారు. సెప్టెంబర్ 28 లేదా 29న సీఎం రేవంత్ రెడ్డితో గిరిజన, ముస్లిం నేతల ఉమ్మడి సమావేశంను నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడెమ భోజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాల్ చారి, ప్రముఖ విద్యావేత్త మహబూబ్ ఆలం ఖాన్, తదితరులు ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ముస్లిం సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను తొలగించాలని మహిళలు ఆందోళన

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామపంచాయతి పరిధిలోని అన్ని బెల్ట్ షాపులు ఎత్తివేయాలని గ్రామంలోని మహిళలు సిర్పూర్ ప్రధాన రహదారిపై మంగళవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బెల్ట్ షాపుల వలన తమ పిల్లలు, భర్తలు తాగుడుకు బానిసలవు తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ఎట్టి పరిస్థితులలో బెల్ట్ షాపులను నడపనివ్వమని వెంటనే బెల్డ్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.





# కొట్టూర్ చంద్రకాంత్‌కు ఘన సన్మానం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
తెలంగాణ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మేరు సంఘానికి సేవ చేస్తూ, బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ, సామజిక కార్యక్రమాలలో తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న మేరు సంఘం నాయకులు కొట్టూర్ చంద్రకాంత్ ను ఘనంగా సన్మానించారు. కొట్టూర్ చంద్రకాంత్ ను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ సమక్షంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాల్యపు దుర్గారావు, కార్యదర్శి కీర్తి యుగేందర్, రాష్ట్ర లైబ్రరీ చైర్మన్ డాక్టర్ రియాజ్, హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మహిళా కమిషన్ మెంబెర్ శ్వేత ఐలమ్మ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సీల్డ్ కొటేషన్స్ 25 లోగా సమర్పించాలి

## ఆలయ ఈఓ చంద్రశేఖర్

**అక్షరవిజేత, పాపన్నపేట**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని దేవస్థానంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు గోకుల్ షెడ్ లో ఉత్సవ మండపం డెకరేషన్, విద్యుత్ అలంకరణ, అన్నప్రసాదాల పంపిణీ, తదితర వస్తువుల సరఫరా నిమిత్తం సీల్డ్ కొటేషన్స్ ను ఆహ్వానిస్తున్నామని ఆసక్తిగల టెండర్ దారులు ఈనెల 25 బుధవారం మధ్యాహ్నం 3 గంటల లోగా సమర్పించాలని ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ తెలిపారు.



# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

## -వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష -సీఈఓ సుదర్శన్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈఆర్ఓ నెట్ 2.0 తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. కాగా, ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్ఎస్ఆర్ -2025 తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారు. కొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. కాగా, మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లైన్ మేన్ లకు అసిస్టెంట్ లైన్మెన్లు గా ప్రమోషన్

**అక్షర విజేత ఎర్రుపాలెం:**
వైరా డివిజన్ పరిధిలో ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్లో గత కొన్ని సంవత్సరాలు గా విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ లకు ఎట్టికేలకు అసిస్టెంట్ లైన్మెన్లుగా ప్రమోషన్లు పొందారు. మంగళవారం వైరా డివిజన్ ఆపరేషన్ డి ఈ కె హిరాలాల్ పదోన్నతులు పొందిన ఆరుగురికి ప్రమోషన్ పత్రాలను అందజేశారు.ఎర్రుపాలెం సెక్షన్ నుంచి పగడాల వెంకటేశ్వర్లు (పెద్దగోపవరం)షేక్ అఖిల్ (నరసింహాపురం) తాళ్లూరు వంశీకృష్ణ (ఎర్రుపాలెం) అదేవిధంగా మామునూరు సెక్షన్ నుంచి యర్రం శెట్టి రాజేష్ (మొలుగుమాడు)ఆకుల శ్రీనివాసరావు (చొప్పకట్లపాలెం) పెరుమాళ్ళ వెంకటరమణారావు (అయ్యవారిగూడెం) వీరు ప్రమోషన్ పొందిన వారిగా ప్రకటించారు.అయితే అసిస్టెంట్ లైన్మెన్ గా పదోన్నతులు పొందినా, ప్రస్తుతం పనిచేస్తున్న చోటే వీరు విధులు నిర్వహిస్తారని డి ఈ



తెలిపారు

# నూతన పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి.

**పెబ్బేరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు నూతన మార్కెట్ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో..ఇట్టి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేయడంం**

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**
ముందుగా పెబ్బేరు చౌరస్తాలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అక్కడి నుండి పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చేరుకోవడం జరిగింది.బీరం రాజశేఖర్ రెడ్డి సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ....నూతన మార్కెట్ కమిటీ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు లిఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.అలాగే ఏం ఎల్ ఏ మీరు అన్యదా భావించకండి నేను మాట్లాడే సందర్భం ఇదే అని భావిస్తున్నాను కాబట్టి మాట్లాడుతున్నాను మా శ్రీరంగాపూర్ మండలానికి ఇట్టి మార్కెట్ కమిటీ విషయంలో అన్యాయం జరిగింది భవిష్యత్తులో మా మండలానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఈ వేదిక నుండి ఏం అల్ ఏ ని కోరుతున్నాను..మరియు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద రూపంలో దాదాపు కొన్ని కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది
కాబట్టి..ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినటువంటి దోషులకు శిక్ష పడేవిధంగా చూడగలరని ఎమ్మెల్యే ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో..శ్రీరంగాపురం మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు మండల బీ సీ సెల్ అధ్యక్షులు పలుస రాజ గౌడు మండల యువజన అధ్యక్షులు సురగౌని చిన్న గౌడు మండల ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు ఇ కురుమన్న వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు ఏం.వెంకటయ్య కంబాలాపూర్ కాంగ్రెస్ కన్వీనర్ డి.మల్లేష్ మాజీ సర్పంచ ఏం.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు నాయకులు మీకు ఏసీ గదిలో విధులు మాకు మాత్రం ప్రాణాంతకమైన గదుల్లో విద్యలు




**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ సంతబజార్ లోని బీ యు పి ఎస్ పాఠశాల ఒకవైపు గదులు దాదాపు పది సంవత్సరాల నుండి రోజురోజుకు పతనమైపోతున్నది ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనం పిల్లలకు చదువులు చెప్పాలా లేక కూలుతున్న భవననానికి భయపడి చావు కొని తెచ్చుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి ఉపాధ్యాయులది. కూలుతున్న భవనం కింద కూర్చుని చదువులు చెప్పించుకుంటున్నాము ఎప్పుడు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోతాయో కూడా తెలియని మరియు ఆ భవనం ఎందుకు కులుతుందో కూడా తెలియని అమాయకపు దుస్థితి విద్యార్థులది. గతంలో తమిళనాడులో పాఠశాల కూలి ఎంతో మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని పత్రిక కథనాలు విన్నాము. అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించిన చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టుగానే ఉంది పరిస్థితి. అధికారులకు జీతాలు చాలకపోతే ధర్నాలు చేస్తారు, రాస్తారోకోలు చేస్తారు. నాయకులు తమ స్వార్థం కోసం బందులు ధర్నాలు రాస్తారోకలు చేస్తారు. ఇది పసిపిల్లలు కాబట్టి అడిగే నాథుడు లేడని పిల్లలు ఏమైపోతే మాకు ఏమిటి అనే నిర్లక్ష్య భావనతో వ్యవహరిస్తున్నారా ? అని పిల్లల తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారి ఉన్నాడో లేడో కూడా తెలియని పరిస్థితి ఎందుకంటే అతనికి రెండు మూడు మండలాలు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాడు. కనీసం పాఠశాలకు వచ్చి పాఠశాల యొక్క స్థితిగతులను చూసుకునే సమయము కూడా దొరకదా ఈ మండల అధికారికి అంటూ పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు్న ఇక పాలకుల తీరు



ఇక ప్రస్తుత పాలకుల పరిస్థితి విద్య వైద్యం గూర్చి ఏ నాయకుడైన పట్టించుకుంటున్నాడా పుట్టినరోజు, వివాహ వేడుకలకు ప్రతి వేడుకలకు హాజరయ్యే నాయకులకు వాటికి సమయ సందర్భం ఉంటుందే కానీ పతనమవుతున్న పాఠశాలల గురించి వైద్యశాల గూర్చి సమయం దొరకదేమో అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఏ నాయకుడైనా శిథిలమవుతున్న పాఠశాలలు కానీ వైద్యశాలలు గాని సందర్శించి వాటి గురించి చర్యలు తీసుకున్నారా ? ప్రజలకు కనీస అవసరాలు విద్య వైద్యం వీటి గురించి ఏ నాయకుడు పట్టించుకోవడంలేదని ప్రజల్లో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇవి ఏ ప్రభుత్వానికైనా పెట్టుబడి పెట్టేదే కానీ ఆర్థిక వనరులు సమకూర్చే వ్యవస్థలు కావని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా ? నేటి బాలలే రేపటి పౌరులని ఆ పౌరులే ఆరోగ్యపరంగా చితికిపోయిన విద్యా వ్యవస్థ దారుణంగా పడిపోతుందని మేధావి వర్గం అంటున్నారు. ఏది ఏమైనా పేద ప్రజలకు ప్రభుత్వ విద్యాలయాలే విద్య ఆలయాలని అటువంటి విద్య వసతులు కుంటు పడకుండా చూడాలని ప్రజలు వేడుకొంటున్నారు.మండల విద్యాశాఖ అధికారిని చరవాణి ద్వారా సంప్రదిస్తే ఫోన్ ఎత్తడం లేదు.

